17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
గురువారం | 20 జూన్ 2024 | పేజీలు 10

## తెప్పపై ప్రద్మావతి అమ్మవారి విహారం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుచానూరులోని శ్రీపద్మావతి అమ్మవారి తెప్పోత్సవాల్లో మూడవ రోజైన బుధవారం అమ్మవారు తెప్పపై విహరించి భక్తులను కటాక్షించారు. ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతం తో అమ్మవారిని మేల్కొలిపి సహస్ర నామార్చన, నిత్యార్చన నిర్వహించారు. మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 4.30 గంటల వరకు నీరాడ మండపంలో శ్రీపద్మావతి అమ్మవారికి వేడుకగా అభిషేకం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంలతో విశేషంగా అభిషేకం చేశారు. సాయంత్రం 6.30గంటల నుండి తెప్పోత్సవం వైభవంగా జరిగింది. ఇందులో అమ్మవారు మూడు చుట్లు తిరిగి భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం శ్రీపద్మావతి అమ్మవారు ఆలయ నాలుగు మాడవీధుల్లో విహరించి



భక్తులను కటాక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈఓ గోవింద రాజన్ సూపరింటెం డెంట్ శేషగిరి, ఆలయ అర్చకులు బాబు స్వామి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు సుభాష్కర్, గణేష్, ఇతర అధికారులు, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### అక్రమ కట్టడాల కూల్చివేతల్లో

# అధికారుల హైడ్రామా

**కొందరు అధికారులు వైకాపా నేతకు అడుగులకు మడుగులు**

**ఉన్నతాధికారులు ఆదేశాలను వైసీపీ నేతకు చేరవేత**



**రేణిగుంట, మేజర్‌న్యూస్:**

గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో అప్పటి చోటా నాయకుడి అధికారులలో నేటికి చక్రం తిప్పుతున్న మైనం రేణిగుంట మండలం, పంచాయతీ పరిధిలో చెక్కర్లు కొడుతోంది. రేణిగుంట పట్టణానికి చెందిన ఓ చోట నాయకుడు గతంలో ప్రభుత్వ స్థలాల్లో యథేచ్ఛగా భూ అక్రమాలుకు పాల్పడి యథేచ్ఛగా చేసిన భూదందాకు వైఎస్ఆర్సిపి అధికారం కోల్పోయినప్పటికీ అప్పటి వైకాపా నాయకులకు కూడా నేటికీ పనులుకు మండల స్థాయి, పంచాయతీ స్థాయి, అధికారులు వారి అడుగులకు మడుగులు వత్తుతూ భూ కబ్జాలకు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తూ వారి ఆశీస్సులతో నేటికీ విధులు నిర్వహిస్తూ వ్యవహరిస్తున్న తీరు రేణిగుంటలో చోటు చేసుకుంటుంది. వివరాల్లోకెళ్తే రేణిగుంట మండల కేంద్రంలో ఉన్నటువంటి రేణిగుంట గ్రామపంచాయతీ. గ్రామపంచాయతీ పక్కకు గ్రామపంచాయతీ సరిహద్దు ప్రాంతంలో ఉన్న తూకివాకం గ్రామపంచాయతీ లెక్కదాకలలో ఉన్న సర్వే నం బర్ 23లో ఉన్న సుమారు అరవై సెంట్ల స్థలం కబ్జా చేసి యథేచ్ఛగా అక్రమ కట్టడాలు చేపట్టిన విషయం విధితమే. గడిచిన సార్వత్రిక ఎన్నికల అనంతరం అధికారంలోకి కూటమి ప్రభుత్వంలో విజయం సాధించిన శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి రేణిగుంటలో జరిగిన భూ కబ్జాలపై ఉక్కు పాదం మోపి ప్రభుత్వానికి స్వాధీనపరిచాలా చర్యలు తీసుకుంటానని బహిరంగంగా ప్రకటించారు. ఇందుకు సంబంధించి బుధవారం ఈ అక్రమ కట్టడాల కూల్చివేతకు వెళ్లిన కొందరు అధికారులు తూతూ మంత్రంగా వ్యవహరించి నలుగురు అడ్డుపడ్డారని వెనుతిరిగిన అధికారులు. ఈఘటనకు సంబంధించి కొందరు అధికారులు ఆ వైకాపా నాయకుడికి చరవాణిలో సమాచారం అందించారని విశ్వసనీయ సమాచారం.

అనంతరం చేరుకున్న నాయకుడు కొందరిని ఎక్కడ సమూహంగా ఏర్పరిచి నూతన రాజకీయానికి తెర లేపారని స్థానిక ప్రజలు చెవులు కోరుకుంటున్నారు. ఏదేమైనప్పటికీ అక్రమాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపాల్సిన అధికారులు రాజకీయ స్నేహంతో చర్యలు తీసుకోకుండా మిన్నుకుంటున్నారు. ఇకనైనా స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి చొరవ తీసుకొని ఈ భూ అక్రమాలు తొలగింపు చీరలు చేపట్టి ఘటనకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నరు.

### జులై 11 వరకు

# "నేను బడికి పోతా"

**బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి**

**ఆ పిల్లలను పనిలో పెట్టుకుంటే సంబంధిత యాజమాన్యాలపై చర్యలు**

**రేపటి నుండి జూలై 11 వరకు ఇంటింటికీ వెళ్లి బడి ఈడు పిల్లలను గుర్తించే సర్వే**

**జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్**



**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:**

బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండేలా చూడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని, ఈనెల 15 నుండి జూలై 11 వరకు జరుగుతున్న ఇంటింటికీ గృహ సందర్శన ద్వారా బడి ఈడు పిల్లల వివరాల సేకరణ, పాఠశాలలో నమోదు కొరకు అన్ని సంబంధిత శాఖలు సమష్టిగా కృషి చేసి జిల్లాలోని బడ బయటి పిల్లలను అందరినీ బడిలో చేర్పించేలా ప్రణాళికా బద్ధంగా బాధ్యతగా పనిచేయాలని అధికారులను ఆదేశిస్తూ, పిల్లలను పనిలో పెట్టుకుంటే సంబంధిత యాజమాన్యాలపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు. బుధవారం సాయంత్రం స్థానిక కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన "నేను బడికి పోతా" అనే బడి ఈడు పిల్లలను అందరినీ బడిలో చేర్చే కార్యక్రమం కొరకు జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ఈ నెల 15 నుండి రేపు నెల జూలై 11 వరకు ఇంటింటికీ గ్రామ వాలంటీర్లు, పేరెంట్స్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, సభ్యులు తిరిగి పిల్లలకు, వారి తల్లి తండ్రులకు అవగాహన కల్పించి బడిఈడు పిల్లలు 6 సం. నుండి 14 సం.ల లోపు వారిని గుర్తించి అందరినీ వారి విద్యార్హత మేరకు సంబంధిత పాఠశాల తరగతుల్లో నమోదు చేసి వారికి విద్యా కానుక కిట్లు అందించాలని, సంబంధిత తరగతి టీచర్లు సదరు విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాన్ని గుర్తించి సంబంధిత పైఅధికారులకు నిర్దేశిత ప్రోఫార్మలో సమర్పించాల్సి ఉంటుందని, జూలై12 నాటికి తమ గ్రామ, హ్యాబిటేషన్ పరిధిలో బడిబయటి

మిగతా 2లో

## సీఎం చంద్రబాబు చిత్తశుద్ధికి నిదర్శనం.. మెగా డిఎస్సీపై తొలి సంతకం

**మంత్రి నారా లోకేష్‌తో విద్యావ్యవస్థ ప్రక్షాళన**

**100 శాతం ఉత్తీర్ణత కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలి**

**స్కూల్ కిట్స్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పులివర్తి నాని**



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం మొదటి సంతకం మెగా డీఎస్సీపై పెట్టి సుమారు 16వేల మంది నిరుద్యో గులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్తశుద్ధికి నిదర్శనమని చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి వెంకటమణి ప్రసాద్ (నాని) అన్నారు. బుధవారం రామచంద్రాపురం మండలం, కమ్మకండ్రిగ జిల్లాపరిషత్ పాఠశాలలో విద్యార్థులకు విద్యాసామాగ్రి (స్కూల్ కిట్స్) పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మొదటగా పాఠశాల ఆవరణలోని సరస్వతి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను అడ్డం పెట్టుకొని అనేక అక్రమాలకు పాల్పడింది. విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేయడానికి నారా లోకేష్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రిగా నియామకం చేయడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. తెలుగుదేశం పార్టీ మాటలు చెప్పే

మిగతా 2లో



# జులై 11 వరకు "నేను బడికి పోతా"

(మొదటిపేజీ తరువాయి)

పిల్లలు లేరని, అందరూ బడిలో చేర్చడం జరిగిందనీ ధృవీకరించాల్సి ఉంటుందని, సదరు వివరాలు సమర్పించాలని సూచించారు. విద్యా శాఖ, సమగ్ర శిక్షా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, కార్మిక శాఖ, మెప్మా, గ్రామ వార్డు సచివాలయం అధికారులు, రవాణా శాఖ, సంక్షేమ హాస్టళ్ల తదితర శాఖల అధికారులు అందరూ వారి వారి పరిధిలో చక్కగా బాధ్యతలు నిర్వర్తించాలని తెలిపారు. ప్రతి బడి ఈడు పిల్లవాడిని బడిలో చేర్చడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని సూచించారు. రేపటి దేశ చిన్నారుల ఉజ్వల భవిష్యత్తు కోసం మన చిన్నారులను ఈ రోజు నుండే బడికి పంపుదాం, మన అమ్మాయిలను చదువుకోనిద్దాం, జీవితంలో ఎదగనిద్దామని సూచించారు. ప్రతి చిన్నారిని బడికి పంపించడంలో జిల్లా యంత్రాంగానికి తల్లిదండ్రులు సహకరించాలన్నారు. ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం-2009 సంబంధించి 6 సంవత్సరాల నుండి 14 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఉచిత నిర్బంధ విద్యను కల్పించాలని, వివిధ శాఖల సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బాల్య వివాహాలు జరగకుండా అవగాహన కల్పించి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న చైల్డ్ లేబర్ రెస్క్యూ డ్రైవ్ లో బాల కార్మికులుగా గుర్తించిన పిల్లలను తిరిగి లేబర్ డిపార్ట్మెంట్ అధికారులు విద్యాశాఖ అధికారులతో మాట్లాడి సంబంధిత బాలలను తిరిగి స్కూల్లో లేదా బ్రిడ్జి స్కూల్ నందు వారి విద్యార్హత మేరకు చేర్పించాలని ఆదేశించారు.

బిసి, ఎస్సీ, ఎస్టీ తదితర సంక్షేమ హాస్టల్‌లలో పిల్లల నమోదుకు నిబంధనల మేరకు చర్యలు ఉండాలని, రక్షిత తాగునీరు, నాణ్యమైన ఆహారం పిల్లలకు అందేలా, వంటగది, పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా ఈ వర్షాకాలంలో కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి శేఖర్, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిని జయలక్ష్మి, జిల్లా గ్రామ వార్డు సచివాలయం అధికారిని సుశీల దేవి, గిరిజన సంక్షేమ అధికారిని, ప్రాజెక్ట్ డైరెక్టర్ మెప్మ రాధమ్మ, సమగ్ర శిక్షా అధికారులు ఎన్సిఎల్పీ తదితర అధికారులు పాల్గొన్నారు.

# మామిడి రైతులకు న్యాయం చేయండి

**గిట్టుబాటు ధరను కల్పించండి**

**జిల్లా కలెక్టర్‌కు సూచించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** పకృతి వైపరీత్యాలు తదితర కారణాలతో ఈ ఏడాది మామిడి పంట దిగుబడి తగ్గిన నేపథ్యంలో మామిడి రైతులకు అండగా నిలవాల్సిన బాధ్యత తమపై ఉందని ఈ విషయాన్ని అధికారులు గుర్తించి, మామిడి రైతులకు గిట్టుబాటు ధరను కల్పించి, న్యాయం చేయాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు కలెక్టర్‌కు సూచించారు. మామిడి రైతుల గోడును పట్టించుకోని ప్రజా ప్రతినిధులు అన్న వార్తా కథనంపై ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు స్పందించా రు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యం లో ఈ ఏడాది మామిడిపంట దిగు బడి తగ్గిందని గుర్తుచేసిన ఎంపీ దీనిపై ఇప్పటికే రాష్ట్రప్రభుత్వం అప్రమత్తమై తోతాపురి రకం మామిడి కాయలకు టన్నుకు రూ.30వేలు తగ్గకుండా మామిడి రైతులకు చెల్లించెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించడం ఆదేహించినట్లు తెలియజేశారు. అయితే దీనిపై జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్ టెలికాన్ఫరెన్స్‌ద్వారా చిత్తూరు జిల్లాలో ఉన్నటు వంటి మామిడిగుజ్జు పరిశ్రమల యజమానులకు ఆదేశాలు జారీ చేసినా అవి అమలుకు నోచుకోకపోవడమే మిటని ప్రశ్నించారు. మామిడి రైతుల విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చాలా బాధ్యతగా ఉన్నారని, ప్రజా ప్రతినిధులుగా తాము కూడా జవాబుదారితనంతో వ్యవహరిస్తున్న దరిమిలా అధికారులు కూడా తమ కర్తవ్యాన్ని చిత్తశుద్ధితో నిర్వర్తించి, అన్నదాతలకు అండగా నిలవాలని ప్రసాద రావు సూచించారు. ఇక మామిడిగుజ్జు పరిశ్రమల యజమాను లు కూడా ప్రభుత్వ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. ప్రభుత్వానికి సహకరించి, తోతాపూరి రకం మామిడి కాయలకు టన్నుకు రూ.30వేలు చెల్లించాలని, ఏదైతే జిల్లా కలెక్టర్ ఆదేశించారో మామిడిగుజ్జు పరిశ్రమల యజమానులు ఇందుకు అనుగుణంగా నడుచుకోవాలని తెలియజేశారు. అదేసమయంలో జిల్లా అధి కారులు కూడా మామిడి రైతులకు న్యాయం చేయడంలో ఎక్కడా రాజీ పడకుండా తమ విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. మామిడి గుజ్జు పరిశ్రమ యజమానులు రైతు కష్టాలను దృష్టిలో ఉంచుకుని వారికి గిట్టుబాటు ధర కల్పించే విధంగా సహకరించాలని చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాదరావు విజ్ఞప్తి చేశారు.

# సీఎం చంద్రబాబు చిత్తశుద్ధికి నిదర్శనం మెగా డిఎస్సీ పై తొలి సంతకం

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వం కాదన్నారు. అలాగే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఉపాధ్యా యులు, ఎన్జీవోలు కూడా తమ సమస్యలను నా దృష్టికి తీసుకువస్తే పరిష్కారించే ప్రయత్నం చేస్తానని పేర్కొన్నా రు. కమ్మకండ్రిగ పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత తీసు కురావడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. వారం రోజుల్లో పాఠశాలలో క్రీడలకు, ల్యాబ్‌కు కావల్సిన పరికరాలను సొంత నిధులతో అందిస్తానని తెలిపారు. అలాగే 6 మండలాల్లో ఉన్న పాఠశాలల సంఖ్య, మరమ్మతులు వివరాలకు సంబంధించిన నివేదిక కోరానని అన్నారు. నివేదికను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. ఉప విద్యాశాఖ అధికారి బాలాజీ మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలో 16,958 మంది విద్యార్థులకు విద్యాసామగ్రిట్లు పంపిణీ చేశామన్నారు. అనంతరం 2023బి24 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మచ్చ మోహన్ బాబు విద్య ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తిరుమల రెడ్డి, ఉప విద్యాశాఖ అధికారి బాలాజీ, సి ఎం ఓ సురేష్, సర్పంచ్ కావ్య, ఉపసర్పంచ్ వేణుగోపాల్, ఎంఈఓ మార్కండేయ నాయుడు, జయవేలు, జనార్ధన్ చౌదరి, మాజీ ఎంపీపీ కేశవులు నాయుడు, చిన్నబాబు, నరసింహారెడ్డి, రామిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, బాబు యాదవ్, ముద్దు కృష్ణారెడ్డి, సి రవికుమార్,, బి మధు, బండి విజయ్ కుమార్ రెడ్డి, జెడి జగన్, టి వెంకటేశ్వర్ రెడ్డి, కే ప్రభాకర్ రాయల్, కే గిరి, మండల స్థాయి అధికారులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ ముఖ్యనేతలకు ఆత్మీయ సత్కారం

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** ఉమ్మడి నెల్లూరు జిల్లాలో తెలుగు దేశం పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా మాజీ మంత్రివర్యులు, సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని, తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రనీ, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కొట్టంరెడ్డి శ్రీధర్ రెడ్డినీ తెలుగు దేశం పార్టీ యువ నాయకులు గూడూరు సుధీర్ రెడ్డి, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు అవధానం సుధీర్, వారితో పాటు నియోజకవర్గ రైతు ప్రధాన కార్యదర్శి వేంపల్లి వేంకటేశ్వర్లు యాదవ్, సప్తగిరి రాఘవ రెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.





## ఎస్వీయులో యుజీసీకేర్ జర్నల్స్‌పై సదస్సు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**

శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని పాపులేషన్ స్టడీస్, షోషల్ వర్క్ లైబ్రరీ సైన్స్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం యుజిసికేర్ జర్నల్స్ ఇన్ హ్యూమానిటీస్, సోషల్ సైన్సెస్ అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఎస్వీయు ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పద్మనాభం అధ్యక్షత వహించి మాట్లాడారు. ప్రతి పరిశోధకునికి అకడమిక్‌గా ఎదగడానికి యుజీసీ కేర్ జర్నల్స్ ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ఈ వర్క్ షాప్‌కు సమగ్ర సమాచారాన్ని అందించేందుకు వచ్చిన యస్వీయూ గ్రంథాలయ విభాగ ఆచార్యులు డా? యం. ప్రశాంత్ కుమారి యుజిసి కేర్ లిస్ట్‌లో ఎలా సమాచారాన్ని శోధించాలో వివరించారు. మరొక రిసోర్స్ పర్సన్‌గా వచ్చిన వైరాలజీ విభాగ ఆచార్యులు నరసింహ మాట్లాడుతూ స్కోపస్, వెబ్ ఆఫ్ సైన్స్, గూగుల్ స్కాలర్, రీసెర్చ్ గేట్, సోషల్ సైన్సెస్ ఇండెక్స్ వంటి ఫ్లాట్ ఫామ్‌ల గురించి వివరించారు. ఈ వర్క్ షాప్ ఆచార్య చంద్రశేఖరయ్య, ఆచార్య సాయిసుజాత ఆధ్వర్యంలో యస్వీయూ ఆర్ట్స్ బ్లాక్ ఆడిటోరియంలో నిర్వహించ బడింది. ఇందులో అకడమిక్ కన్సల్టెంట్స్, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## మంత్రి రవీంద్రకు కరుణాకరరెడ్డి శుభాకాంక్షలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర భూగర్భ గనులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రకు తెలుగుదేశం పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రచార కార్యదర్శి దొడ్ల కరుణాకర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీవారి దర్శనార్థం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న మంత్రి కొల్లు రవీంద్రను దొడ్ల కరుణాకర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి దుశ్శాలవాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రేవంత్, రత్నం, రాజు, శీను, ముని కృష్ణారెడ్డి, దాము, నాగరాజ్ పాల్గొన్నారు



## హెూం శాఖ మంత్రిని కలిసిన త్యాగరాజు

**వి.కోట, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా వి.కోట తెలుగునాడు విద్యార్థి సమాఖ్య చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు వి.త్యాగరాజు అమరావతిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హెూంశాఖ మంత్రి వంగలపూడి అనితను కలిశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గత వై.సిపి పాలన వల్లా రాష్ట్రంలో అనేక చోట్ల గంజాయి వల్లా విద్యార్థులు యువత నిరుద్యోగులు తమ జీవితాలు నాశనం చేసుకున్నారని గంజాయి వ్యాపారం చేసే గుండాల నుండి విద్యార్థులను యువతను కాపాడాలని కోరారు. అదేవిధంగా మన రాష్ట్రంలో ఉన్న విద్యార్థుల కోసం మరియు నిరుద్యోగుల కోసం పోలీస్ శాఖలో ఉన్నటువంటి ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని కోరి విన్నపించుకోవడం జరిగింది.



## హోంమంత్రికి సింగంశెట్టి శుభాకాంక్షలు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర హోం మంత్రిగా వంగలపూడి అనిత బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు బుధవారం విజయవాడలోని రాష్ట్ర సచివాలయంలో పంచాయితీరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్య మంత్రి తర్వాత అంతటి పెద్ద బాధ్యతలు స్వీకరించిన అనిత హోం శాఖకు మరింత వన్నె తెచ్చే విధంగా శ్రీవెంకటేశ్వర స్వామి కృపాకటాక్షాలు ఆమెపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపాధి హామీ కౌన్సిల్ సభ్యులు వినోద్ రాజు, దయాకర్ బాబు సురేష్ కుమార్ ఉన్నారు.

## చెంబేడులో నేను బడికి పోతా



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని చెంబేడు గ్రామం నందు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు మండల విద్యాశాఖ అధికారి-2 మించల శంకరయ్య ఆధ్వర్యంలో మండల స్థాయిలో నేనుబడికి పోతా కార్యక్రమం చెంబేడు గ్రామం నందు నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెంబేడు నుండి విద్యార్థిని,విద్యార్థులు ప్లకార్డ్‌లతో చెంబేడు పుర వీధులలో భారీ ర్యాలీ నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి 2 మించల శంకరయ్య మాట్లాడుతూ చదువుకుంటూ బడిమానేసిన 6 నుండి 14 ఏళ్ల పిల్లలను తిరిగి బడిలో చేర్పిం చాలని వారు తెలియచేసారు. బడి వయసు కలిగిన పిల్లలు బడిలోనే ఉండాలని, ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలను సౌకర్యాలను విద్యార్థులు వినియోగించుకోవాలని, మంచి చదువు ప్రభుత్వ పాఠశాలలో లభిస్తుందని నిలదీస్తూ ర్యాలీ ఘనంగా జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు మల్లాం విజయ్ కుమార్, స్థానిక టీడీపి నాయకులు మస్తాన్ రెడ్డి,విద్యా కమిటీ చైర్మన్ యోగేశ్వర్ రావు, ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్ రావు ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

## పానగల్ గంగమ్మ సేవలో కలవగుంట భరత రెడ్డి



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం పానగల్‌లో వెలసిన గంగమ్మ జాతరను పురస్కరించుకుని అమ్మవారిని బుధవారం ప్రముఖ సంఘ సేవకులు కలవగుంట భరత్ రెడ్డి దర్శించు కున్నారు. మొదట ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. కలవగుంట భరత్ రెడ్డి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ అర్చకులు ఈ పట్టు వస్త్రాలను స్వీకరించారు. అనంతరం కలవగుంట భరత్ రెడ్డికి అమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మురళియాదవ్, వసంతయ్య, లోకనాథం, ధనుంజయులు, సుబ్బయ్య, రాజా, సురేష్, మునిరాజా, కార్తీక్, సందీప్, రవి, రామయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా గంగ జాతరలు

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలో గంగజాతరలు అంగరంగ వైభవంగా జరిగాయి. బుధవారం మండలంలోని సొరకాయల పాల్యం, తిమ్మరాజు పల్లి, నెత్తుకుప్పం హరిజన వాడ గ్రామాలలో గంగ జాతర వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బుధవారం తెల్లవారుజామున గంగమ్మ ప్రతిమను పసుపు ముద్దలతో ప్రతిష్ట చేసి, అమ్మవారికి బంగారు ఆభరణాలు, పట్టు వస్త్రాలు, పుష్పాలతో విశేషంగా అలంకరించారు. గ్రామాల్లోని ప్రజలు మహిళలు అమ్మవారికి ధూపదీప నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. సొరకాయల పాల్యం గ్రామంలోని గంగమ్మకు స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి (సారెను)చీర జాకెట్ పసుపు కుంకుమ, బుందారాలు, పూలు పండ్లు తీసుకొచ్చారు. గ్రామంలోని టిడిపి నాయకులు కాయం చంద్రబాబు, వినోద్, చెంగయ్య, మోహన్ యాదవ్, మాధవయ్య, వెంకటముని, అనిల్ లు సుధా రెడ్డికి ఘన స్వాగతం పలికారు. మంగళ వాయిద్యాలు, మేళ తవలాలతో అమ్మవారికి సారె ను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎం తిరుమలరెడ్డి, జనార్దన్ చౌదరి, సి రవి, ఈతమాకుల ఉమాపతి నాయుడు, నీలకంఠ చౌదరి, పూజారి సుబ్రహ్మణ్యం యాదవ్. బాబు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయండి

**చిత్తూరు ప్రభుత్వ బోధన ఆసుపత్రి ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

**నెలరోజుల్లో లోటుపాట్లు సరిదిద్దాలని అపోలో ప్రభుత్వ ఆస్పత్రి అధికారులకు ఆదేశం**

**రెండు గంటలపాటు విభాగాలు, వార్డుల్లో విస్తృత తనిఖీలు**

**రోగులతో ఆప్యాయంగా మాట్లాడుతూ ఆరోగ్య స్థితి విచారించిన ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా బోధన ఆసుపత్రి వైద్యులు, అపోలో యజమాన్యం పనిచేయాలని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ స్పష్టం చేశారు. నగర కమిషనర్ డా. జె అరుణ, అపోలో యూనిట్ ఇంచార్జ్ నరేష్ కుమార్ రెడ్డితో కలిసి బుధవారం ఉదయం చిత్తూరు బోధన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎమ్మెల్యే మొదటగా అత్యవసర విభాగం తనిఖీ చేసి అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడారు. అత్యవసర విభాగంకు వచ్చేవారికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే స్కానింగ్ విభాగం, ఓపి విభాగాలు, మెడికల్ స్టోర్, డయాలసిస్ యూనిట్, మహిళలు, పురుషుల మెడికల్ వార్డు, జనరల్ మెడిసిన్ వార్డులు, ఐసీయూ, బ్లడ్ బ్యాంక్, ప్రసూతి విభాగం, చిన్నపిల్లల విభాగం, చిన్నపిల్లల విభాగం ఐసీయూ తనిఖీలు చేపట్టారు. సందర్భంగా రోగులతో ఆప్యాయంగా మాట్లాడుతూ వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రోగులకు అందిస్తున్న సేవలపై వైద్యాధికారులతో ఆరా తీశారు. చికిత్స కోసం వచ్చిన దొడ్డిపల్లి చంద్రమ్మతో మాట్లాడారు. వైద్య రికార్డులను పరిశీలించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. అనంతరం మెడికల్ స్టోర్‌ను తనిఖీ చేసి మందుల నిల్వ రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు సరిపడా మందులు వస్తున్నాయా? లేవా? అని ఆరా తీశారు. మందుల కొరత ఏమైనా ఉంటే తన దృష్టికి తేవాలన్నారు. బ్లడ్ బ్యాంక్‌ను పరిశీలించారు. బ్లడ్ క్యాంపుల నిర్వహణకు అవసరమైన వాహనాన్ని సమకూర్చడానికి చర్యలు తీసుకుంటానన్నారు. ఐసీయు, డయాలసిస్, జనరల్ పురుషుల, మహిళల మెడిసిన్ వార్డులను పరిశీలించి రోగులతో మాట్లాడారు. వారి ఆరోగ్య పరిస్థితిని విచారించి, అందుతున్న వైద్యసేవలపై ఆరా తీశారు. ఎక్కడ నుంచి వచ్చారు? ఏమైనా సమస్య లు ఉన్నాయా అడిగారు. జనరల్ వార్డుల్లో ఫ్యాన్లు పనిచేయకపోవడం, ఎక్కువ దుమ్ముతో నిండి ఉండడంపై సత్వరం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వార్డుల్లో గుర్తించిన అంశాలపై అపోలో యాజమాన్యం, వైద్యాధికారులకు తగిన సూచనలు ఇచ్చారు.

### నెల రోజుల్లో మార్పు కనిపించాలి...

చిత్తూరు బోధన ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ అనంతరం ఎమ్మెల్యే గురుజాల జగన్ మోహన్ మాట్లాడుతూ ప్రభుత్వ బోధనాస్పత్రి వైద్యులు, అపోలో యాజమాన్యం సమన్వయంతో పనిచేసి రోగులకు మెరుగైన, నాణ్యమైన వైద్యసేవలు అందించాలన్నారు. తాజాగాచే పట్టిన తనిఖీల్లో గుర్తించిన లోటుపాట్లను నెల రోజుల్లో సరిదిద్దుకొవాలన్నారు. వైద్యసేవలను ఇంకా ఏ విధంగా మెరుగుపరచాలో ఆసుపత్రి వైద్యులు, అపోలో యజమాన్యంతోనూ చర్చించడం జరుగుతుందన్నారు. నెల రోజుల్లో పరిస్థితిలో పురోభివృద్ధి లేని పక్షంలో విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. తనిఖీల్లో ఆస్పత్రి వైద్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ వ్యాధిపై అవగాహన



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో జరుగుతున్న థర్డ్ ఫేస క్యాన్సర్ వ్యాధిపై శిక్షణ కార్యక్రమంని బుధవారం రెండవ రోజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ యు శ్రీహరి సందర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ క్యాన్సర్ బారిన పడకుండా ముందుగా తగిన జాగ్రత్తలు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. చిన్న వయసులో చాలామంది క్యాన్సర్ బారిన పడుతున్నారని మారుతున్న జీవనశైలి ఒత్తిడి, గుట్కా వినియోగం వల్ల క్రమంగా క్యాన్సర్ కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నాయిన్నారు. ఈ శిక్షణ ప్రతి బ్యాచ్ కి మూడు రోజులు చొప్పున జరుగుతుందని జిల్లాలోని కమ్యూనిటీ ఏరియా హాస్పిటల్ వైద్యాధికారుల చేత శిక్షణ ఇవ్వబడుతున్నది అని దీనిని ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ ఎం ఎల్ ఎస్ పి ఎస్. ఏఎన్ఎంఎస్ లు సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా ఫీల్డ్ లో క్యాన్సర్ స్క్రీనింగ్ కి చాలా ఉపయోగపడుతుందని గ్రామ స్థాయిలో ప్రజలకు క్యాన్సర్ నిర్ధారణ చేయడం వలన వారికి చికిత్స త్వరగా జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి సి ఆర్ డాక్టర్ హరిత, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ మృదులవాణి, డిపిఎమ్ఓ శ్రీనివాసరావు, డాక్టర్ తేజేశ్వరి, డాక్టర్ పవిత్ర, టి ఓ టి లు డాక్టర్ సుబ్బలక్ష్మమ్మ, డాక్టర్ ప్రతిభా చౌదరి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు యార్లపల్లి గోపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం పాత మున్సిపల్ కార్యాలయం స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించి రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి ప్రజలకు పంచిపెట్టారు. యార్లపల్లి గోపి మాట్లాడుతూ ప్రస్తుతం కేంద్రం రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీకి సారథ్యం వహిస్తున్న మోడీ చేస్తున్న నియంత పాలనలో మతతత్వ శక్తులు విచ్చల విడిగా ప్రజల మధ్య చిచ్చుపెట్టి విదేశాలను రెచ్చగొడుతున్నారన్నారు. ఈ తరుణంలో రాహుల్ గాంధీ జోడో యాత్రను కన్యా కుమారి నుండి కాశ్మీర్ వరకు విజయ వంతంగా పూర్తి చేసి ప్రజలను చైతన్యం తీసుకొచ్చి దేశ రాజకీయాలలో సంచలనం సృష్టించాన్నారు. బీజేపీని ఎదుర్కొనే సత్తా దేశంలో ఒక రాహుల్ గాంధీకే మాత్రమే ఉందని, అందుచేతే కాంగ్రెస్ పార్టీకి దేశ ప్రజలు మంచి మెజారిటీ ఇచ్చారన్నారు. త్వరలోనే రాహుల్ గాంధీ ప్రధాని కాబోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నగర కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నాగరాజు మున్వర్, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు రవి, ఎన్ ఎస్ యు ఐ తిరుపతి నగర అధ్యక్షులు షేక్ జావేద్, జిల్లా ఓబీసీ కోఆర్డినేటర్ శాంతి యాదవ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తేజవతి, పిసిసి ప్రధాన కార్యదర్శి సుప్రజ, తిరుపతి యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, రాష్ట్ర హోంమేన్ రైట్స్ కార్యదర్శి భాగ్యరాజ్, నగర కాంగ్రెస్ అధికార ప్రతినిధి నరేష్, కార్యదర్శి కుమార్ గౌడ్, చంద్ర శేఖర్ పాల్గొన్నారు.





## డిప్యూటీ సీఎంగా పవన్ బాధ్యతలు

### అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎంగా పవిని బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు బుధవారం విజయవాడ క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ సీఎం హెూదాలో పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన పవన్ కళ్యాణ్ తన తొలి సంతకాన్ని ఉపాధి హామీ పథకాన్ని ఉద్యాన వన సంబంధిత పనులకు అనుసంధానించి నిధులు మంజూరుపై చేశారు. రెండో సంతకాన్ని గిరిజన గ్రామాల్లో పంచాయతీ భవనాలు నిర్మాణానికి సంబంధించిన ఫైల్‌పై చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, తనయుడు ఆరణి మధన్ మర్యాదపూర్వకంగా కలసి శ్రీవారి ప్రసాదాలు అందజేసి అభినందనలు తెలిపారు.

## మంత్రి కొల్లు రవీంద్రకి ఘన స్వాగతం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎక్సైజ్ భూగర్భగనుల శాఖ మంత్రి బీసీ నాయకులు కొల్లు రవీంద్రకి రేణిగుంట విమానాశ్రయంలో తెలుగుదేశం పార్టీ నేత రెడ్డివారి గురవారెడ్డి తెలుగుదేశం నాయకులుతో కలిసి స్వాగతం పలికారు. అనంతరం ఎయిర్ పోర్ట్ లాంజ నందు పలు విషయాలను మంత్రితో చర్చించారు.







# నగరంలో ట్రాఫిక్ సమస్యకు చెక్

- రోడ్లపై ట్రిపుల్ రైడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ జరగకుండా కఠిన చర్యలు
- వాహనదారులు రోడ్లపై విచ్చలవిడిగా పార్కింగ్ చేస్తే చర్యలు తప్పవు
- ముఖ్యమైన కూడళ్ల దగ్గర క్రమ పద్ధతిలో పార్కింగ్ చేయించి, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేయాలి
- శివారు ప్రాంతాల్లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేయుటకు అదనంగా 20 మంది హెూంగార్డులు ట్రాఫిక్
- తిరుపతి నగరంలో సమర్థవంతంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ
- ప్రజలకు, యాత్రికులకు ఇబ్బంది కలగకుండా చర్యలు
- తిరుపతి ట్రాఫిక్ పోలీసులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్ష
- జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు

**తిరుపతి క్రైమ్ మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు తిరుపతి ట్రాఫిక్ పోలీసులతో బుధవారం రోజున స్థానిక పోలీస్ మైదానం వద్ద సమావేశమై ప్రస్తుతం నగరంలో అమలవుతున్న ట్రాఫిక్ ప్రణాళికను సమీక్షించి, తగిన సూచనలు చేస్తూ నూతన ప్రణాళికను దిశా నిర్దేశం చేశారు.ప్రతి ఒక్కరూ తను విధులు నిర్వర్తిస్తున్న పాయింట్ గురించి, పరిసర ప్రాంతాల గురించి పూర్తిగా అవగాహన కలిగి ఉండాలి. అప్పుడే ట్రాఫిక్ ను సమర్థవంతంగా క్రమబద్ధీకరణ చేయవచ్చును అని తెలియజేశారు.నగరాన్ని 6 సెక్టార్లుగా విభజించి, 12 వైట్ కోల్ట్స్ వాహనాల ద్వారా తిరుగుతూ రోడ్లపై వాహనాలను విచ్చలవిడిగా పార్కింగ్ చేయనీయకుండా చర్యలు తీసుకుంటూ, ఆ సెక్టార్లలోని ట్రాఫిక్ సిబ్బందిని సమన్వయపరచుకుంటూ, ట్రాఫిక్ జామ్ జరగకుండా సమర్థవంతంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేయాలని సూచించారు.పార్కింగ్ ప్రాంతాలు, ట్రాఫిక్ ఐలాండ్స్, ముఖ్యమైన కూడళ్ళు, వన్ వే రోడ్ల దగ్గర నియమించబడిన సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వర్తించి, అప్రమత్తంగా ఉంటూ ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రతిరోజు త్రిబుల్ రైడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, వాహన తనిఖీలు వంటి ఎన్ఫోర్స్మెంట్ విధులను గట్టిగా నిర్వర్తించాలి. అదే సమయంలో వాహనదారులతో మర్యాదగా ప్రవర్తించాలని, ఎట్టి పరిస్థితులలో కూడా అసభ్య పదజాలాన్ని ఉపయోగించి దూషించరాదని ఆదేశించారు.ఎండైనా, వానైనా లెక్కచేయకుండా విధి నిర్వహణలో నిమగ్నమై ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేస్తున్నారు. చిత్తశుద్ధితో పనిచేసిన వారిని ప్రశంసిస్తూ వారి పేర్లను రివార్డులకు పంపించాలని ట్రాఫిక్ డిఎస్పీని ఆదేశించారు.తిరుపతి నగరం తో పాటు నగర శివారు ప్రాంతాలలో కూడా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేయుటకు అదనంగా అవసరమైన 20 మంది హెూంగార్డులను ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు నియమించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకటరావు పరిపాలన, కులశేఖర్ శాంతిభద్రతలు, డిఎస్పీలు వెంకటాద్రి ఎస్బి, రమణ కుమార్ తిరుపతి ట్రాఫిక్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్‌తోనే విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు

- పార్టీలకు అతీతంగా అభివృద్ధికి సహకరించాలి
- స్కూల్ కిట్స్ పంపిణీ ఎమ్మెల్యే పులివర్తి నాని



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** ఏపీ విద్యా, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకు వస్తారని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. బుధవారం చంద్రగిరిలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో స్కూల్ కిట్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పులివర్తి నాని హాజరయ్యారు. మొదట స్కూల్ ఆవరణలో చెట్లు నాటారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ రోజున ఉపాధ్యాయులు విప్లవం సృష్టించారని అన్నారు. దేశ వ్యాప్తంగా ఐటి రంగం అభివృద్ధికి పునాది వేసింది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం డిఎస్సీపై మొదటి సంతకం చేసి సుమారు 16వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని పేర్కొన్నారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి నారా లోకేష్‌కు విద్యాశాఖతో పాటు ఐటి మంత్రిగా చంద్రబాబు బాధ్యతలు అప్పగించారన్నారు. చదువుకున్న తర్వాత ఉద్యోగాలు కోసం చంద్రబాబు ముందు చూపుతోనే ఐటి రంగాన్ని అభివృద్ధికి మంత్రి నారా లోకేష్‌తో శ్రీకారం చుట్టిస్తున్నారని పేర్కొన్నారు. చంద్రగిరిలో చాలా అభివృద్ధి జరగాల్సి ఉందన్న ఆయన పార్టీలకు అతీతంగా అందరూ కలిసి వస్తే 4 ఏళ్లలో మార్పు తీసుకు రావచ్చని ధీమా వ్యక్తం చేశారు. పాఠశాలల పాత భవనాలు స్థానంలో కొత్త భవనాలు నిర్మించడం, కాంపౌండ్, కిచెన్, మరుగుదొడ్లు మరమ్మతులు నివేదిక అందజేయాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకు వెళ్లి రెండు నెల ల్లో పనులు ప్రారంభించడానికి ప్రయత్నిస్తానని తెలిపారు. కాలేజ్ లో బయట వ్యక్తులు వచ్చి అసాంఘిక కార్యకలాపాలు పాల్పడితే నా దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. సింగిల్ చైర్ వెసుకుని రాజకీయాలు చేయనని, కష్టపడిన వారికి ప్రాధాన్యత ఇస్తూ ప్రోటోకాల్ పాటిస్తామన్నారు. నూతన ఎంపీడీవో కార్యలయ నిర్మాణం, నూర్ జంక్షన్ నుంచి శ్రీనివాసమంగాపురం వరకు డబుల్ రోడ్డు, చంద్రగిరి స్మశాన వాటిక పనులు త్వరగా ప్రారంభిస్తానని తెలిపారు. మంచి మెజార్టీ ఇచ్చిన చంద్రగిరి మండలాన్ని ఎప్పుడూ మర్చిపోనని, అందరూ అన్నదమ్ములా కలిసి అభివృద్ధి చేసుకుంటామని వెల్లడించారు. అనంతరం విద్యార్థులకు స్కూల్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి హేమేంద్రకుమార్ రెడ్డి, జెడ్పీటీసీ యుగుంధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు, మాజీ జెడ్పీటీసీ రమేష్ రెడ్డి, ఉపాధ్యక్షుడు గౌస్ భాష, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ ముడిపల్లి సురేష్, సర్పంచ్ రూప రామ్మూర్తి, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మహిళా వర్సిటీకి రూ.50 లక్షల నిధులు మంజూరు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** రూసా సపోర్ట్ ఫర్ రీసెర్చ్ ప్రాజెక్ట్స్ రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ అనే అభివృద్ధి పథకం ద్వారా శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో పనిచేసే అధ్యాపకులకు 50 లక్షల నిధులు మంజూరు చేశారు. ఈ నిధుల ద్వారా అధ్యాపకులు రీసెర్చ్ ప్రాజెక్ట్స్ ను ప్రారంభించనున్నారు. అధ్యాపకులు వారి వారి రంగాలలో నూతన నవీకరణ అంశాలను పొందుపరచడం ద్వారా వారికి ఈ ప్రాజెక్ట్ అనుమతి ఇచ్చిందని మహిళా వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ డి భారతి తెలిపారు. ఈ నిధులు ప్రొఫెసర్ సీతా కుమారి, ప్రొఫెసర్ సారా సరోజినీ, ప్రొఫెసర్ హిమబిందు, ప్రొఫెసర్ కవితా, తులసి, జయలక్ష్మి, ప్రొఫెసర్ బి విజయలక్ష్మి, ప్రొఫెసర్ కాత్యాయని, ప్రొఫెసర్ వై ఎస్ శారద, ప్రొఫెసర్ అనురాధ, డాక్టర్ శిరీష, డాక్టర్ అనిత, డాక్టర్ పద్మావతి, డాక్టర్ ఇందిరా ప్రియదర్శిని వారికి మంజూరయ్యాయి. వీరులో ఒక్కొక్కరికి ఐదు లక్షల నుంచి మూడు లక్షల వరకు మంజూరు చేయడం జరుగుతుందని వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ డి భారతి తెలిపారు. ఈ సందర్భంగా నిధులు మంజూరైన అధ్యాపకులను వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ డి భారతి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్ రజినీ సోషల్ సైన్స్ విభాగం డీన్ ప్రొఫెసర్ పి వాణి అభినందించారు.



## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఈవోగా సమర్థవంతమైన అధికారికి ఎమ్మెల్యే పరిశీలన

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం పరిపాలన కార్యనిర్వహణ అధికారిగా సమర్థవంతమైన అధికారి కోసం శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అన్వేషిస్తున్నట్లు తెలిసింది. మాజీ మంత్రి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం. దేవస్థానం అనుబంధాలయాలు ప్రతిరోజు పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిసింది. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఈవో నాగేశ్వరరావు ఈనెల 30 తేదీన ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఆయన స్థానంలో రావడానికి వివిధ ప్రాంతాల నుండి పలువురు ఈవోలుగా రావడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తున్నది. గతంలో ఇఓలుగా పనిచేసిన కె.వి సాగర్ బాబు, రామారావు, ప్రస్తుతం నెల్లూరు జిల్లా రెవెన్యూ అధికారిగా ఉన్న లవన్న శ్రీకాళహస్తికి రావడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. అంతేగాకుండా రెవెన్యూ అధికారిగా ఉన్న సుబ్బారావు కూడా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఆయన ఎక్కడ ఉంటున్నారో వివరాలు తెలియడం లేదు. లవన్న గతంలో శ్రీశైలం దేవస్థానం ఈవోగా పనిచేసారు. మొదట శ్రీకాళహస్తి ఎమ్మార్వో కార్యాలయంలో డీటీగా కూడా పని చేసిన అనుభవం ఉంది. అయితే స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మదిలో ఎవరున్నారో తెలియడం లేదు. ప్రస్తుతం విజయవాడ కనకదుర్గమ్మ దేవస్థానం ఈవోగా ఉన్న రామారావు మరో ఆరు నెలల్లో ఉద్యోగ విరమణ చేయమన్నారు. సాగర్ బాబు పరిపాలనపై అనేక అవినీతి ఆరోపణలు వచ్చాయి. ఎవరైనా కొత్త వ్యక్తి వచ్చే అవకాశాలు ఉన్నాయని దేవస్థానం అధికారులు అంటున్నారు. శ్రీకాళహస్తి దేవస్థానం పరిపాలనపరంగా చాలా ఇబ్బందులు ఉన్నాయి పరిపాలన వ్యవస్థ గాడిలో పెట్టడానికి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే సమర్థవంతమైన అధికారిని నియమించుకోవాలని ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తున్నది. దేవస్థానంలో దళారీ వ్యవస్థ కొంచెం తగ్గింది. దేవస్థానంలో అనేక రూపాలలో దేవస్థానం అధికారులే ఆదాయానికి గండి కొడుతున్నారని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే తెలుసుకున్నారు. దేవస్థానం ఆదాయాన్ని గణనీయంగా పెంచడానికి శ్రీ కాళహస్తి ఎమ్మెల్యే కంకణ బద్ధులై పని చేస్తున్నట్టు తెలిసింది. సమర్థవంతమైన అధికారి కొరకు పరిశీలన చేస్తున్నట్టు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే వర్గీయులు చర్చించుకుంటున్నారు.

## ముందస్తు సమాచార వ్యవస్థను పటిష్టం చేయాలి

- రాబరీ, చైన్ స్నాచింగ్ వంటి నేరాలు జరగకుండా నిఘా ఏర్పాటు చేయాలి
- పదేపదే నేరాలు చేస్తున్న వారిపై పి డి యాక్ట్ ప్రయోగించి, కట్టడి చేయాలి
- మంచి పని చేస్తే ప్రశంసిస్తాను.. అదేవిధంగా చెడు నడవడిక కలిగిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరిక.
- తిరుపతి సెంట్రల్ క్రైమ్ పోలీసులతో నేర సమీక్షలో ఆదేశాలు జారీ చేసిన జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు



**తిరుపతిక్రైమ్ మేజర్‌న్యూస్:** ముందస్తు సమాచార వ్యవస్థను పటిష్టం చేయాలని జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు జిల్లా పోలీస్ శాఖలోని వివిధ విభాగాల అధికారులకు సూచించారు. బుధవారం స్థానిక పోలీసు అతిథిగృహం సమావేశ హాల్ నందు తిరుపతి క్రైమ్ పోలీసులతో సమావేశమై వారి పనితీరును సమీక్షించారు. 2024 సంవత్సరంలో క్రైమ్ పోలీస్ స్టేషన్ లో 34 కేసులు నమోదు కాగా నమోదైన 34 కేసులు అన్నింటిని (100%) ఛేదించి 83% రికవరీ రేటుతో సమర్థవంతంగా పనిచేసిన తిరుపతి క్రైమ్ పోలీసులను జిల్లా ఎస్పీ ప్రశంసించారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా సమర్థవంతంగా పనిచేసి 100% రికవరీ రేటును సాధించి బాధితులకు న్యాయం చేసి, జిల్లా పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. మంచి పని చేస్తే ప్రశంసిస్తాను, అదే సమయంలో చెడు ప్రవర్తన కలిగిన వారిపై శాఖపరమైన కఠిన చర్యలు తీసుకుంటానని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.క్షేత్రస్థాయిలో ముందస్తు సమాచార వ్యవస్థను పటిష్టపరుచుకుని రాబరీలు, చైన్ స్నాచింగ్ వంటి నేరాలు చేసే వారిపై నిఘా ఉంచాలి. అదే సమయంలో పదేపదే నేరాలు చేస్తున్న వారిపై పిడి- ఆక్ట్ ప్రయోగించి వారిని నిలువరించాలని ఆదేశించారు. జైలు నుండి రిలీజ్ అయిన పాత నేరస్తులపై నిఘా పెట్టి, వారు కొత్తగా ఏ నేరంలో కూడా ఇన్వాల్వ్ కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎల్‌హెచ్ఎంఎస్ లాక్డ్ హౌస్ మానిట రింగ్ సిస్టం సేవల గురించి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఈ సేవలను ప్రజలు ఉపయోగించుకునేలాగా పనిచేయాలని, ఫలితంగా నేరస్తులకు కళ్లెం వేయచ్చు అన్నారు. నగర శివారు ప్రాంతాల్లో పోలీసుల నిఘా ఉంచి నేరాలు జరగకుండా కష్టపడి పని చేయాలన్నారు.అపార్ట్మెంట్లు, వ్యాపార వాణిజ్య సముదాయాలు, జన సందోహం ఉన్న రద్దీ ప్రదేశాల యందు అమర్చుకునేలాగా యజమానులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించి నిఘాను మరింత కట్టుదిట్టం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు పరిపాలన, విమల కుమారి నేర విభాగం, డిఎస్పీలు వెంకటాద్రి ఎస్బి, రవికుమార్ తిరుపతి సిసిఎస్, సిసిఎస్ సిఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీవారి ఆలయంలో ఘనంగా జ్యేష్ఠాభిషేకం పూజలు ప్రారంభం

**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామి సన్నిధిలో మూడు రోజుల పాటు జరగనున్న జ్యేష్ఠాభిషేకం పూజలు బుధవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆలయంలోని సంపంగి ప్రదక్షిణంలో ఉన్న కల్యాణ మండపంలో ఉదయం, సాయంత్రం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.ఇందులో భాగంగా ఉదయం ఋత్విక్తులు యాగశాలలో శాంతిహోమం నిర్వహించారు. శతకలశ ప్రతిష్ఠ ఆవాహన, నవకలశ ప్రతిష్ఠ ఆవాహన, కంకణ ప్రతిష్ఠ అనంతరం స్వామి, అమ్మవార్లకు అర్ఘ్యం, పాద్యం, ఆచమనీయం చేసి కంకణధారణ చేశారు. ఆ తరువాత శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామి వారికి వేడుకగా స్నపనతిరుమంజనం నిర్వహించారు. ఇందులో వేదపండితులు శ్రీసూక్తం, భూసూక్తం, పురుష సూక్తం, నీలా సూక్తం, నారాయణసూక్తాలను పఠిస్తుండగా పాలు, పెరుగు, తేనె, కొబ్బరి నీళ్లు, పసుపు, చందనంతో ఉత్సవమూర్తులకు విశేషంగా అభిషేకం చేపట్టారు. కాగా, సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు వజ్రకవచాన్ని అలంకరిస్తారు. సహస్రదీపాలంకార సేవ అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారి ఉత్సవమూర్తులు వజ్రకవచంతో ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులకు ఇవనున్నారు. రెండో రోజు ముత్యాల కవచ సమర్పణ చేసి ఊరేగిస్తారు. మూడో రోజు కూడా తిరుమంజనాదులు పూర్తిచేసి బంగారు కవచాన్ని సమర్పించి ఊరేగింపు నిర్వహిస్తారు. ఈ బంగారు కవచాన్ని మళ్లీ జ్యేష్ఠాభిషేకంలోనే తీస్తారు. అంతవరకు సంవత్సరం పొడవునా శ్రీదేవి, భూదేవి సమేత మలయప్ప స్వామి వారు బంగారు కవచంతోనే ఉంటారు. సంవత్సరంలో జేష్టాభిషేకం సందర్భంగా మాత్రమే కవచాలు తొలగిస్తారు. జ్యేష్ఠాభిషేకం కారణంగా శ్రీవారి ఆలయంలో జ్యేష్ఠాభిషేకం కారణంగా శ్రీవారి ఆలయంలో జూన్ 21వ తేదీ కల్యాణోత్సవం, ఊంజల్సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం ఆర్జిత సేవలను టీటీడీ రద్దు చేసింది. తోమాల, అర్చన సేవలను ఏకాంతంగా నిర్వహిస్తారు.







## కమిషనర్ బంగ్లా నిర్మాణం పనులు వేగవంతం చేయండి

**- కమిషనర్ అదితి సింగ్**



**తిరుపతి మున్సిపాలిటీ, మేజర్‌న్యూస్:** తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ నివాసం కోసం నిర్మిస్తున్న కమిషనర్ బంగ్లా నిర్మాణ పనులను పరిశీలిస్తూ పనులు వేగవంతం చేయాలని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. తిరుపతి ఎస్వీ యూనివర్శిటీ ప్రాంతంలోని పిల్టర్ హౌస్ ప్రాంగణంలో కమిషనర్ నివాసంకు బంగ్లాను, క్యాంప్ కార్యాలయాన్ని నిర్మిస్తుండగా, పనులను పరిశీలించి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని తగు సూచనలు జారీ చేయడం జరిగింది. ఇంజనీరింగ్ అధికారులకు సూచనలు జారీ చేస్తూ నిర్మాణం పనులు వేగవంతానికి నిరంతరం పర్యవేక్షణ వుండాలని, కాంట్రాక్టర్లతో సమన్వయం చేసుకుంటు పనులు వేగవంతానికి కృషి చేయాలని కమిషనర్ సూచించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజనీర్ తిరుమాలిక మోహన్, మునిసిపల్ ఇంజనీర్ వెంకట్రామిరెడ్డి, డిఈ తేజశ్వీని, కాంట్రాక్టర్లు వున్నారు.



తిరుమలలో టీటీడీ ఈఓ శ్యామల రావుని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేస్తున్న తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్

## శాస్త్రోక్తంగా ధ్వజారోహణం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** చవట గుంట శ్రీకృష్ణ ద్రౌపతి ధర్మరాజుల మహాభారతం మహోత్సవం కార్యక్రమం బుధవారం ధ్వజారోహణంతో మొదలైంది. ధ్వజారోహణ కార్యక్రమం అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మహాభారత ఉత్సవాలు జూన్ 20 నుండి జూన్ 30వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త పేట రాధాకృష్ణారెడ్డి తెలిపారు. ప్రతిరోజు మధ్యాహ్నం పీలేరు కు చెందిన గాన కోకిల నాట్య మయూరి ఏఐఆర్ ఆర్టిస్ట్ స్వర్ణలత భాగవతారని హరికథ కాలక్షేపం, రాత్రులందు శ్రీ వెంకటేశ్వర నాట్య కళామండలిచే వీధి నాటకాలు ప్రదర్శించబడునని ఆలయ ధర్మకర్త పేట రాధాకృష్ణారెడ్డి తెలిపారు.



## సప్తగిరిశునికి సంగీత స్వరాభిషేకం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** వేమన విజ్ఞాన కేంద్రం ఆడిటోరియంలో బుధవారం పలువురు ప్రముఖ సంగీత విధ్వంసులు తమ స్వరధార సుమధుర సంగీత గానామృతంతో సప్తగిరిశునికి సంగీత స్వరాభిషేకాన్ని అందించారు. మనో వికాస్, అన్నమయ్య ప్రాజెక్టు కళాకారుల సంయుక్త ఆధ్వర్యంలో యశోద నగరంలోని వేమన విజ్ఞాన కేంద్రం ఆడిటోరియంలో నిర్వహిస్తున్న సప్తగిరి సంగీత సప్తాహం బుధవారంతో నాల్గవ రోజుకు చేరుకుంది. బుధవారం వేకువ జాము నుంచి అర్ధరాత్రి వరకు వివిధ ప్రాంతాలకు చెందిన ప్రముఖ సంగీత విద్వాంసులు సుమారు 20 మంది తమదైన శైలిలో సుమధుర భక్తి సంకీర్తనలు గానం చేసి ఆహుతలను అలరింపజేశారు. వయోలిన్. మృదంగం వాయిద్య సహకారం మధ్య సంగీత విద్వాంసులు పలువురు వాగ్గేయకారుల సంకీర్తనలను రస రమ్యంగా ఆలపించి సభికుల హృదయాలను అందింపజేశారు. సంగీత విద్వాంసుల స్వర ధారణతో ఆధ్యాత్మిక భావనతో ప్రేక్షకులు పులకించారు. సంగీత కచేరి లో పాల్గొన్న కళాకారులను నిర్వాహకులు పున్నమరాజు మురళీకృష్ణ శాలువలు జ్ఞాపకలతో ఘనంగా సత్కరించి అభినందించారు.



## రవి నాయుడుకు నారా భువనేశ్వరి ఆశీస్సులు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి రవి నాయుడు కుటుంబానికి నారా భువనేశ్వరి ఆశీస్సులు అందించారు. ఈ మేరకు బుధవారం విజయవాడలోని వారి నివాసంలో రవి నాయుడు కుటుంబ సభ్యులు నారా భువనేశ్వరుని కలిశారు. ఈ సందర్భంగా రవి నాయుడును ఆయన పిల్లలను ఆశీర్వదించి వారితో ముచ్చటించారు. యువ గళంలో నారా లోకేష్ కు కవచంలా నిరంతరం అండగా నిలిచి ఒక సైనికుడిలా ఉన్నావని కితాబ్ ఇచ్చారు. రవి నాయుడు మాట్లాడుతూ తల్లిగా భావించే నారా భువనేశ్వరిమ్మ ఆశీస్సుల పొందానని తెలిపారు.

## కంచర్ల శ్రీకాంత్‌ను కలిసిన రూరల్ బలిజ సంఘం నేతలు



**కుప్పం, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిన సందర్భంగా రూరల్ బలిజ సంఘం ఆధ్వర్యంలో బలిజ సంఘం నాయకులు బుధవారం ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, నరేష్‌లను కలసి ఘనంగా శాలువాతో, గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ బలిజ సంఘం అధ్యక్షులు డీలర్ వెంకటేష్, ఉప అధ్యక్షులు నాగభూషణం, కృష్ణమూర్తి, జనరల్ సెక్రెటరీ రాధాకృష్ణమూర్తి,కుల పెద్దలు వేపూరు చలపతి, కుంజేగనూరు వెంకటేశు, శివ రాయల్, కంగుంది మురుగేష్, శేషగిరి, రాజేంద్ర,మార్వాడ శివ, నాయనూరు చిన్న అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలో 6-14 సంవత్సరాల వయస్సు కలిగిన పిల్లలందరూ తప్పనిసరిగా బడిలోనే ఉండాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శివ ప్రసాద్ తెలిపారు. చౌడేపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి శివ ప్రసాద్ అధ్యక్షత వహించారు. మండల విద్యాశాఖ అధికారులు కేశవరెడ్డి మెంబర్ కన్వీనర్‌గా వ్యవహరించారు. విధ్యాశాఖ అధికారిణి 2 తిరుమలమ్మ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సిఆర్‌యంటియస్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, పంచాయతీ సెక్రటరీలు, విద్యా సంక్షేమ సహాయకులు పాల్గొన్నారు. 6 నుండి 14 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరూ తప్పనిసరిగా బడిలోనే ఉండాలని అందుకోసం ఈనెల 13వ తారీకు నుండి జూలై 12 వ తారీకు వరకు స్పెషల్ డ్రైవ్ ఉంటుందని చెప్పారు.విద్యార్థులకు పాఠశాలలో అమ్మ ఒడి, మధ్యాహ్నం భోజనము, స్టూడెంట్ కిట్ (విద్యా కానుక వస్తువులు), నాడు నేడ ద్వారా మౌలిక వసతులు కల్పించడం జరిగిందన్నారు.గ్రామస్థాయిలో కూడా పాఠశాల కమిటీ చైర్మన్, ప్రధానోపాధ్యాయులు, విద్యా సంక్షేమ సహాయకులు, పంచాయతీ సెక్రెటరీ మొదలగువారు చొరవ తీసుకొని బడి బయట గల విద్యార్థులను గుర్తించి వారిని సంబంధిత పాఠశాలలో చేర్పించాలన్నారు.

## నిడమనూరు శారదమ్మ చిత్రపటానికి ఎమ్మెల్యే నివాళి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** పాకాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నేత జగదీష్ చౌదరి తల్లి నిడమనూరు శారదమ్మ గతవారం అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం నిర్వహించిన కర్మ క్రియల్లో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పాల్గొని నిడమనూరు శారదమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పులివర్తి నాని వారి కుటుంబంతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాకాల మండల టిడిపి నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కార్వేటినగరం పంచాయతీ ఈఓపై చిత్తూరు జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ చెందిన సందాని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ చెందిన సంధాని 25 రోజుల క్రితం కార్వేటినగరం పంచాయతీ నందు మైనారిటీ వ్యక్తి తాజుద్దీన్ బర్త్ సర్టిఫికేట్‌కు నాన్ అవైలబిలిటీ సర్టిఫికేట్‌కు దరఖాస్తు చేసుకున్నారు 25 రోజులుగా ఇవ్వకుండా తిప్పిస్తా ఉన్నారు. మైనారిటీ నాయకుడిగా వెళ్లి అడిగితే నువ్వు టీడీపీ అయితే నాకు ఏమి నేను చేయను నాపై అధికారులు ఎవడన్నా చెబితే చూద్దాం అంటున్నారు. డబ్బు కోసం ఇన్ని రోజులు తిప్పిస్తున్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌కు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేసినట్లు ఆయన చెప్పారు.




# ఈవీఎంల పనితీరు పై మాట్లాడే హక్కు జగన్ మోహన్ రెడ్డికి లేదు

### - టిఎన్ఎస్ఎఫ్ చిత్తూరు పార్లమెంట్ అధ్యక్షుడు త్యాగరాజు

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** ఈవీఎంల పనితీరుపై మాట్లాడే హక్కు జగన్ మోహన్‌రెడ్డికి లేదని టిఎన్ఎస్ఎఫ్ చిత్తూరు పార్లమెంట్ అధ్యక్షుడు త్యాగరాజు పేర్కొన్నారు. బుధవారం మంగళగిరిలోని తెలుగుదేశంపార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో తెలుగునాడు విద్యార్థి సమాఖ్య చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు త్యాగరాజు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి దృష్టిలో వైసీపీ గెలిచుంటే ఈవీఎంలు మంచివి ఎన్డీఏ కూటమి గెలవడం వల్లా ఈవీఎంలు చెడ్డవయిపోయాయి ఈవీఎంల పనితీరుపై ప్రశ్నించే హక్కు జగన్మోహన్ రెడ్డికి లేదని టిఎన్ఎస్ఎఫ్ చిత్తూరు పార్లమెంట్ అధ్యక్షుడు త్యాగరాజు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2019 ఎన్నికల్లో ఇవే ఈవీఎం లతో జగన్మోహన్ రెడ్డి పార్టీ అధికారంలోకి వచ్చింది ఇప్పుడు 2024లో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడం జగన్మోహన్ రెడ్డి జీర్ణించుకోలేకపోతున్నా రన్నారు. జగన్ మోహన్ రెడ్డి ప్రజాధనంతో కొన్న ఫర్నిచర్ ఎప్పుడు తిరిగి ఇస్తున్నారు, 560 కోట్లు ఖర్చుపెట్టి రుషికొండ ప్యాలెస్ ఎందుకు నిర్మించారో జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజలు మీకు కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదంటే మీరు ఏ విధంగా ఈ రాష్ట్రాన్ని పరిపాలించారో ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు త్యాగరాజు

# రేపు యోగా సాధనపై అవగాహన

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పునస్కరించుకుని పతాంజలి యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 21 తేదీ శుక్రవారం ఉదయం 9:30 గంటలకు ఇందిరా మైదానంలోనీ కచ్చపి ఆడిటోరియంలో యోగా సాధన, యోగపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పతాంజలి యోగ అసోసియేషన్ ప్రతినిధులు జగన్నాథం, చంద్రమౌళి, ప్రభాకర్ తెలిపారు. బుధవారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రతి ఒక్కరి సంపూర్ణ ఆరోగ్య సాధనకు యోగ ఎంతో దోహద పడుతుందన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించాలని ఆకాంక్షతో పతాంజలి రాం బాబాదేవ్ యోగా సాధనలో ప్రజలను భాగస్వాములు చేస్తూ వారి ఆరోగ్యం కోసం నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఆయన ఆదేశాల మేరకు అంతర్జాతీయ యోగా దినోత్సవం అని పునస్కరించుకుని యోగా సాధన గురువులైన వారందరినీ ఏకతాటిపైకి తెచ్చి వారిచే యోగా సాధన చేయించడంతోపాటు యోగపై అవగాహన కల్పిస్తారన్నారు. ఇప్పటివరకు 14 యోగ సెంటర్ల ద్వారా యోగా గురువులచే అవగాహన కల్పిస్తూ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్, జిల్లా ఎస్పీ విష్ణువర్ధన్ రాజు ముఖ్య అతిథులుగా హాజరవుతారని పేర్కొన్నారు. శుక్రవారం జరిగే యోగా సాధన అవగాహన సదస్సుకు ప్రజలందరూ హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో పతాంజలి యోగ అసోసియేషన్ యోగ గురువులు సోమేశ్వర్, దాము, సత్యనారాయణ, కృష్ణ, రాధమ్మ, ఉమ పాల్గొన్నారు.



# మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని

### -హైవే పై ప్రమాదంలో డ్రైవర్‌ను రక్షించిన ఎమ్మెల్యే, సిబ్బంది

**చంద్రగిరి మేజర్‌న్యూస్:** చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మానవత్వాన్ని చాటుకున్నారు. పాకాల నుంచి తిరుపతికి వస్తున్న ఎమ్మెల్యే పులివర్తి నాని ఆయన ముందు వెళుతున్న టమోటా ఏస్ వాహనం మామండూరు సమీపంలో అదుపుతప్పి ప్రమాదానికి గురై బోల్తా పడింది. ఈ ఘటనలో డ్రైవర్ కిరణ్ కుమార్ వాహనంలో చిక్కుకున్నాడు. ఎమ్మెల్యే వెంటనే తన వాహనాన్ని ఆపి సిబ్బంది సహకా రంతో కిరణ్ కుమార్‌ను బయటకు తీసుకువచ్చారు. గాయాలైన కిరణ్ కుమార్‌ను తన వాహనంలో ఆసుపత్రికి తరలించేందుకు ప్రయత్నం చేశారు. ఇంతలో హైవే పెట్రోలింగ్ వాహనం రావడంతో కిరణ్‌కుమార్‌ను హాస్పిటల్‌కు తరలించారు. మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే పులివర్తి నాని వైద్యులకు సూచించారు. జాతీయ రహదారిపై అత్యంత జాగ్రత్తగా ప్రయాణించి సురక్షితంగా గమ్యం చేరుకోవాలని ప్రయాణికులకు ఆయన సూచించారు. వాహనదారులు భద్రతా ప్రమాణాలు పాటించాలని కోరారు.



## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ 54వ పుట్టినరోజు వేడుకలు పిసిసి ప్రధాన కార్యదర్శి గౌడపేర చిట్టిబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు సుబ్బారెడ్డి నగర్ లోని తన కార్యాలయంలో పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఆయన కేకు కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గౌడపేర చిట్టిబాబు మాట్లాడుతూ ఈ దేశానికి స్వాతంత్రం కోసం, దేశ సంరక్షణ, అభివృద్ధి కోసం, ప్రజల అభ్యున్నతి కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టింది ఒక్క ఇందిరాగాంధీ కుటుంబమేనని చెప్పారు. భారతదేశన్ని ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంలో నేడు ప్రపంచంలోని అత్యున్నత స్థాయికి చేర్చిన ఘనత స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకే దక్కుతుందని వివరించారు. ఆయన కుమారుడిగా రాహుల్ గాంధీ భారతదేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు, లౌకికవాద సంరక్షణకు, దేశ ప్రగతి కోసం నిరంతరం మతోన్మాద శక్తులతో పోరాటం చేస్తున్నారన్నారు. బిజెపి కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో అధికారం చేపట్టినప్పటి నుంచి ప్రజలు దాచుకున్న సొమ్ము ఆదాని, అంబానీల వంటి పారిశ్రామికవేత్తలకు ధారాధత్తమవుతోందని విమర్శించారు. ఉన్నత విద్యావంతుడిగా దేశ అభ్యున్నతి, సౌభాగ్యం కోసం తన జీవితాన్ని రాహుల్ గాంధీ ధారపోస్తున్నారని తెలియజేశారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసి ప్రజభిమానాన్ని చూరగొన్న రాహుల్ గాంధీ 2029 నాటికి భారత దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టడం అనివార్యమన్నారు. ఆయనకు శ్రీవెంకటేశ్వర స్వామి ఆయురారోగ్యాలను, శక్తి సామర్థ్యాలను ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం తిరుపతి జిల్లా చైర్మన్ చిత్తూరు శివశంకర్, వెంకటగిరి ఎస్సీ విభాగం అధ్యక్షుడు గోపి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజు, నాయకులు గురవయ్య, వెంకటాద్రి, రాజగోపాల్ పాల్గొన్నారు.



## మంత్రి నారాయణ కలిసిన వెలగపల్లి

**గూడూరురూరల్ మేజర్‌న్యూస్:** పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ నీ అమరావతి లోని క్యాంప్ కార్యాలయంలో మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వరప్రసాదరావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెలగపల్లి వరప్రసాద్ రావు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘనవిజయం సాధించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు తిరుపతి పార్లమెంట్ లోని నియోజకవర్గాల అభివృద్ధికి సహకరించాలని కోరారు.



## పాత రైతు బజార్‌లో చెత్తను తొలగించండి



**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** గూడూరు పాత బస్టాండ్ సమీపంలో ఉన్న రైతు బజార్ డంపింగ్ యార్డ్‌లా తయారైందని దేవాదాయ శాఖ అధికారులు వెంటనే చెత్తను తొలగించాలని టిడిపి నాయకులు మాజీ కౌన్సిలర్ వాటంబెడు శివకుమార్ కోరారు .గూడూరు పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో ఉన్న పాత రైతు బజార్ ను టిడిపి నాయకులు, మాజీ కౌన్సిలర్ శివకుమార్ పరిశీలించారు. శివకుమార్ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా దేవాదాయ శాఖకు చెందిన స్థలంలో రైతు బజార్ ఉన్నదని అయితే కొత్త రైతు బజార్ ఏర్పాటు కావడంతో దుకాణాలు అక్కడికి మార్చడం జరిగిందని తెలిపారు. దీంతో పాత రైతు బజార్ చెత్తతో డంపింగ్ యార్డ్ లా తయారయిందని దేవాదాయశాఖ అధికారులు వెంటనే చెత్తను తొలగించాలని కోరారు .ఈయన వెంట దేవాదాయ శాఖ అధికారులు, టీడీపి నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## రాష్ట్ర హోం మంత్రిని సన్మానించిన టీడీపీ మండల అధ్యక్షులు

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు చంగ్రా యాదవ్ ఏపీ రాష్ట్ర హోంమంత్రి పదవి బాధ్యతలు చేపట్టిన అనిత వంగలపూడి అతిథి గృహంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కెసి మల్టీ స్పెషాలిటీలో ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ సేవలు ప్రారంభం

**కుప్పం, మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్ వైద్య సేవ ఆరోగ్యశ్రీ సేవలను కుప్పం పట్టణంలోని కమత మూరు క్రాస్‌లో ఉన్న కె.సి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ప్రారంభించినట్లు హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ మంజునాథ్, డాక్టర్ బాలాజీలు తెలిపారు. బుధవారం హాస్పిటల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి నాయకులు కస్తూరి, చౌడప్ప పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదనంతరం వారు మాట్లాడుతూ పేద, మధ్య తరగతి వర్గాల వారికి ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ ఒక వరం అని ప్రశంసించారు. ఇకపై పేద ప్రజలకు ఆరోగ్యశ్రీ ద్వారా సూపర్ స్పెషాలిటీ సేవలు ఉచితంగా లభిస్తాయని, స్వతహాగా డాక్టర్ మంజునాథ్ హాస్పిటల్ ప్రారంభం నుండి అందరికి అందుబాటులో వైద్యసేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. తమ హాస్పిటల్‌లో అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందిస్తున్నామని భవిష్యత్తులో పేదల కోసం తక్కువ వ్యయంతో వైద్యసేవలు అందిస్తామని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్లు డాక్టర్ బాలాజీ, డాక్టర్ చైతన్య కృష్ణాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మంజునాథ్, డాక్టర్ బాలాజీ, డాక్టర్ చైతన్య కృష్ణ, డాక్టర్ శిల్పా, ఆస్పత్రి సిబ్బంది శబరిస్, జయ ప్రకాష్‌లు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాద బాధితుడికి ఆర్థిక సాయం

**చిల్లకూరు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని వరగలి క్రాస్ రోడ్డు సమీపంలో ఈ నెల 17వ తేదిన జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలంలోని నల్లయ్యగారిపాలెం గ్రామానికి చెందిన పాలిచర్ల వెంకయ్య అనే వ్యక్తి తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ స్థితిలో నెల్లూరు లోని ఓ ప్రయివేటు వైద్యశాలలో ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు. వెంకయ్యకు భార్యతోపాటు చిన్న పాప ఉంది.ఇతను అపెక్స్ కంపినిలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. పని ముగించుకుని ఇంటికి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా వరగలి క్రాస్ రోడ్డు ప్రాంతంలోని గొర్రెల సంత సమీపంలో వేగంగా కారు ఎదురుగ వచ్చి దీకొట్టడంతో ఈ ప్రమాదం సంభవించింది.వీరిది పేద కుటుంబం కావడంతో రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు రాజనేని శ్రీనివాసులు నాయుడు వెంటనే స్పందించి తమ ట్రస్టు ప్రతినిధులు బాబు ద్వారా ప్రమాద బాధితుని కుటుంబ సభ్యులకు వైద్య ఖర్చులకోసం 50వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించారు.



# విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్న ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం !

**- ఎక్కడబడితే అక్కడ ఆగిపోతున్న స్కూల్ బస్సు**
**- ప్రతి ఒక్క బస్సు క్షుణ్ణంగా తనిఖీ చేసే రోడ్డుపైకి అనుమతి ఇస్తామంటున్న అధికారులు**
**- అటవీ ప్రాంతంలో పిల్లలతో వెళుతున్న స్కూలు బస్సు ఆగిపోతే పరిస్థితి ఏంటి అంటూ తల్లిదండ్రులు ఆవేదన**



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు నియోజకవర్గం లోని గంగవరం మండలం కృష్ణా రెడ్డి శ్రీ చైతన్య చిల్డ్రన్స్ అకాడమీ పాఠశాలకు సంబంధించిన స్కూల్ బస్సు మంగళవారం సాయంత్రం 5.30 గంటల ప్రాంతంలో దండపల్లి రూట్ నందు ఆగిపోయింది. ఏంటా అని ఆరా తీస్తే వాహనం డీజిల్ సప్లై కాలేదని డ్రైవర్ తెలిపారు. ఒకవేళ అటవీ ప్రాంతంలో ఎక్కడైనా ఆగిపోతే పిల్లల పరిస్థితి ఏంటి అని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు మాత్రం ప్రతి ఒక్క బస్సును క్షుణ్ణంగా తనిఖీ చేసే రోడ్డుపైకి వచ్చేటట్లు చేస్తున్నామని తెలిపినా ఇలాంటి ఘటనలు అక్కడక్కడ చోటు చేసుకోవడంతో పిల్లల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది స్కూలు యాజమాన్యం నిర్లక్ష్యమా అధికారుల పర్యవేక్షణ లోపమా అనేది తెలియాల్సి ఉంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధించిన స్కూలుపై చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.

## బడి ఈడు పిల్లలు బడికి తరలి రండి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ప్రభుత్వ ఆదేశాలు మేరకు బడి ఈడి పిల్లలు బడిలో చర్చేందుకు ఎస్ యు క్యాంపస్ నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో పరిసర ప్రాంతాలలో బుధవారం ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉత్తర్వులు మేరకు 6 సంవత్సరాల నుంచి 14 సంవత్సరాల నమోదు, మధ్యలో బడి ఆపేసిన పిల్లలను బడికి రప్పించాలని లక్ష్యంతో ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఇందులో భాగంగానే ఈ కార్యక్రమన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఎల్బీనగర్, సీతమ్మ నగర్, ఎస్వి నగర్ ప్రాంతాల్లో ప్రతి ఇంటా పరిశీలిస్తూ బడి ఈడు పిల్లలను బడి మానేసిన పిల్లలను పరిరక్షిస్తూ పాఠశాల నమోదు కార్యక్రమానికి చేపట్టారు. పిల్లల ఉజ్వల భవిష్యత్తును ఆకాంక్షిస్తూ తల్లిదండ్రులు పిల్లలను బడిలో చేర్పించి వారి ఉన్నతకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం పాఠశాలో పిల్లలకు మౌలిక సదుపాయాలుతో పాటు మంచి విద్యను అందించేందుకు ప్రభుత్వ బడులు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. తల్లిదండ్రులు పిల్లలను బడికి పంపి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు మురళి కృష్ణ, సరిత సిఆర్‌ఎం,టి నవీన్ కుమార్ సాయి ప్రసన్న తేజ పాల్గొన్నారు.



# చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి-గాలి బాబు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** విజన్ ఉన్న నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని, అతనితోనే రాష్ట్రం ఎంతో అభివృద్ధిని సాధిస్తుందని గంగాధర నెల్లూరు తెలుగుదేశం పార్టీ టిఎన్టియుసి అధ్యక్షుడు గాలి బాబు నాయుడు స్పష్టం చేశారు. బుధవారం మండలంలోని నల్లవెంగనపల్లి సెంటర్లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ బాధ్యతలు చేపట్టిన తరుణంలో టిడిపి జెండాను ఎగురవేసి సంబరాలు అనంతరం బాబు నాయుడు మాట్లా డుతూ రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలుగా అరాచక పాలన కొనసాగిందని, అటువంటి వ్యవస్థను పూర్తిగా నిర్మూలించి రాష్ట్రాన్ని స్వర్ణాం ధ్రప్రదేశ్గా ముఖ్యమంత్రి తీర్చిదిద్దన్నట్లు పేర్కొ న్నారు. గంగాధర్ నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వీఎం థామస్ ప్రజా సంక్షేమాన్ని కోరి రాజకీయాల్లోకి రావడం శుభప్రదమని, ఎమ్మెల్యే చొరవతో గంగాధర నెల్లూరు నియో జకవర్గ ఎంతో అభివృద్ధిని సాధిస్తుందని ఆయన అన్నారు. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా థామస్ రావడం నియోజకవర్గ ప్రజలకు అదృష్టమని ఆయన అన్నారు. అనం తరం నల్ల వెంగనపల్లి సెంటర్లో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేసి కేక్‌కట్ చేశారు. కార్యకర్తలకు, ప్రజలకు కేక్‌ను పంచిపెట్టారు. నల్ల వెంగనపల్లి సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోటోను ఆవిష్కరించి ఉద్యోగులకు అప్పగించారు. సచివాలయంలో ముఖ్యమంత్రి ఫోటో విధిగా ఉండాలని ఆదేశించారు కార్యక్రమంలో జిల్లా క్రిస్టియన్ సెల్ ప్రధాన కార్యదర్శి రజనీకాంత్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వరప్రసాద్, ఉపాధ్యక్షుడు కుమార్, గ్రామ కమిటీ అధ్యక్షుడు దద్దాల బాబు నాయుడు, టిడిపి కార్యకర్తలు విక్రమ్, జనార్ధన్, చిరంజీవి, రాము, అనిల్ మహిళలు పాల్గొన్నారు.



నల్ల వెంగనపల్లిలో టిడిపి జెండా ఎగురవేసి కేక్ కట్ చేస్తున్న తెలుగు తమ్ముళ్లు

# ప్రైవేట్ విద్యాసంస్థల్లో పుస్తకాల విక్రయాలపై చర్యలు తీసుకోవాలి

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** మండలంలోని కొన్ని ప్రైవేటు పాఠశాలలో జరుగుతున్న పుస్తకాలవిక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తడుకు చందు డిమాండ్ చేశారు. బుధవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాయుడుపేట శాఖ ఆధ్వర్యంలో నాయుడుపేట ఎంఈఓ ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం నాయుడుపేట మండలంలో ఉన్న కొన్ని ప్రైవేటు పాఠశాలలో పుస్తకాలు అమ్మడం జరుగుతుందని, ఆ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని నాయుడుపేట మండలం విద్యాధికారి మునిరత్నంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తడుకు చందు మాట్లాడుతూ అధిక ఫీజులు వసూలు, పుస్తకాల అమ్మకాలతో వ్యాపారం చేస్తున్న ప్రైవేట్ పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయుడుపేట పరిధిలో పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తూ, పుస్తకాలు అమ్మకాల వ్యాపారం చేస్తూ ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి ఫీజుల కోసం తల్లిదండ్రులను వేధిస్తున్న పరిస్థితులు ఉన్నాయన్నారు.కాగా విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా విద్యాశాఖ అధికారులు అధిక ఫీజులు వసూలు చేయడంతో పాటు పుస్తకాలు విక్రయిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ నిబంధనల మేరకు అధిక ఫీజులు వసూలు చేస్తూ పుస్తకాలు విక్రయిస్తున్న వారిపై వెంటనే చర్యలు తీసుకొని పరిష్కరించకపోతే జిల్లా వ్యాప్తంగా ఉద్యమం తీసుకొస్తామని ఏబీవీపీ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ కార్యదర్శి వినయ్, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.



# కోర్టు పెండింగ్ అంశాలు పూర్తి స్థాయిలో పరిష్కారం

**జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్**



**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** భూసేకరణ అంశాలపై కోర్టులో పెండింగ్ అంశాలపై పూర్తి స్థాయిలో పరిష్కార దిశగా త్వరితగతిన అధికారులు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ ఆదేశించారు. ల్యాండ్ అక్విజిషన్లో కోర్టు కేసులు ప్రభుత్వానికి అనుకూలంగా పరిష్కారమయ్యే దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు కలెక్టర్ ల్యాండ్ అక్విజేషన్ అంశాలకు సంబంధించిన కోర్టు కేసులపై సంబంధిత అధికారులు త్వరిత గతిన సకాలంలో తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎలాంటి అలసత్వం ఉండరాదన్నారు. సదరు కేసులు త్వరితగతిన పరిష్కారం అయ్యేవిధంగా తీసుకోవలసిన చర్యల గురించి ఏపిఐఐసి, రెవెన్యూ, కలెక్టరేట్ లీగల్ వింగ్ మరియు శ్రీసిటీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందులో హైకోర్టులో ప్రధానంగా కేసు నమోదు అయినప్పుడు కౌంటర్ దాఖలు చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సమీక్షించి సూచనలు ఇచ్చారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పులు వచ్చిన కేసుల్లో తప్పకుండా రివ్యూ పిటిషన్ వేయడం, అవసరమైతే సుప్రీంకోర్టులోఎస్ఎల్‌పి దాఖలు చేయడం వంటి చర్యలు తీసుకోవలసినదిగా సూచించారు. తహసీల్దార్ కౌంటరు ఫైలు చేసేటప్పుడు కలెక్టర్ వారి నోటీసుకు కూడా తీసుకెళ్లాలని సూచించారు. ఇలాంటి అన్ని కేసుల్లో అప్రమత్తంగా వ్యవహరించి ప్రభుత్వ లాయర్లతో సమన్వయం చేసుకొని సరైన విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో లీగల్ సెల్ ఎస్డిసి మురళి, జోనల్ మేనేజర్ ఏపీఐఐసీ తిరుపతి చంద్రశేఖర్, ఏపీఐఐసీ నెల్లూరు జోనల్ మేనేజర్ విజయ రత్నం, తిరుపతి ఏపీఐఐసీ డీఈఎం జవహర్ బాబు, భగవాన్ శ్రీ సిటీ ప్రతినిధులు రామచంద్ర రెడ్డి, కలెక్టరేట్ లీగల్‌సెల్ భాస్కర్ పాల్గొన్నారు.

# కాళీయమర్ధనుడిగా ప్రసన్న వేంకటేశ్వరస్వామి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**

అప్పలాయగుంట శ్రీప్రసన్న వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో మూడో రోజైన బుధవారం రాత్రి అనంత తేజోమూర్తి అయిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసుడు కాళీయమర్ధనుడి అలంకారంలో ముత్యపుపందిరివాహనంపై భక్తులకు అభయమిచ్చారు. రాత్రి 7 గంటలకు స్వామివారు నాలుగు మాడవీధుల్లో విహరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. వాహనం ముందు భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాల తో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామి వారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ వాహన సేవలో నగిరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్, ఆలయ ఏఈవో రమేష్, సూపరింటెండెంట్ శ్రీవాణి, కంకణ బట్టార్ సూర్య కుమార్ ఆచార్యులు టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





# అన్నప్రసాదం నాణ్యతను మెరుగుపరచండి

**టీటీడీ ఈఓ జే.శ్యామల రావు**



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి దర్శనార్థం విచ్చేసే భక్తులకు మరింత నాణ్యమైన, రుచికరమైన అన్నప్రసాదాలు అందించాలని టీటీడీ ఈవో జె.శ్యామల రావు అధికారులను ఆదేశించారు. టీటీడీ అన్నప్రసాద విభాగం కార్యకలాపాలను బుధవారం ఈవో సమీక్షించారు. టీటీడీలోని ప్రతి విభాగం పని తీరుపై తెలుసుకోవడంలో భాగంగా తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనంలోని సమావేశ మందిరంలో జేఈవోలు గౌతమి, వీరబ్రహ్మంలతో కలిసి అన్నప్రసాద విభాగాన్ని సంబంధిత అధికారులతో కలసి ఈవో సుదీర్ఘంగా సమీక్షించారు. తిరుమలలో మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం కాంప్లెక్స్(ఎంటీవీఏసీ), విక్యూసీలోని అక్షయ కిచెన్, పీఏసీ 2తో పాటు, ఉద్యోగుల క్యాంటీన్, పద్మావతి అతిథి గృహం సహా తిరుమలలో అన్నప్రసాదాలు తయారు చేసే ప్రదేశాలను ఆయన సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేసి, తాత్కాలికంగా నిలిపివేసిన పాంచజన్యం వంటశాలను త్వరగా ప్రారంభించేలా చూడాలని అన్నప్రసాదం, ఇంజినీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. ఒక రోజున అన్నప్రసాదం కోసం అవుతున్న ఖర్చు దాదాపు రూ.38 లక్షలుగా ఉంది.

కూరగాయల దాతలు, ఒకరోజు విరాళం పథకం తదితర అంశాలపై కూడా ఈఓ సమీక్షించారు. అనంతరం భక్తులకు అందజేస్తున్న మజ్జిగలో నాణ్యత పెంచాలని, వంట చేసే స్థలంలో ఆవరణను పరిశుభ్రంగా, పొడిగా ఉంచాలని అధికారులకు ఈఓ సూచించారు. ఆహార పదార్థాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని ఫుడ్ క్వాలిటీ ఇన్‌స్పెక్టర్‌ను ఆదేశించారు. తిరుమల, తిరుపతిలలో పెరుగుతున్న భక్తుల సంఖ్యకు అనుగుణంగా సిబ్బందిని పెంచడం, పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా దశాబ్దాల నాటి యంత్రాల స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేయడం, అన్నప్రసాదం నాణ్యతను పెంచేందుకు ఫుడ్ కన్సల్టెంట్‌ను నియమించడం వంటి అంశాలకు సంబంధించి వీలైనంత త్వరగా అమలు చేసేందుకు పక్కా కార్యాచరణ ప్రణాళికతో ముందుకు రావాలని సంబంధిత అధికారులను ఈఓ ఆదేశించారు. డిప్యూటీ ఈఓ రాజేంద్ర, క్యాటరింగ్ స్పెషల్ ఆఫీసర్ జివిఎన్ శాస్త్రి,ఫుడ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏం కిషోరన్న బాగున్నావా.. పార్టీ కోసం కష్టపడ్డారు

**పని చేసిన వారిని మరచిపోను**

**గణపర్తికి నారా లోకేష్ ఆత్మీయ పలకరింపు**

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడుని ఆంధ్రప్రదేశ్ ఐటీ శాఖ మంత్రి నారాలోకేష్ ఆత్మీయంగా పలకరించి, ప్రశంసించారు. తెలుగుదేశం అపూర్వ విజయం సాధించి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నారా లోకేష్‌ను గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ సూచనల మేరకు బుధవారం కలుసుకుని పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కిషోర్ నాయుడు, మండల నాయకులను ఆప్యాయంగా పలకరించి, ప్రశంసించారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరినీ గుర్తుపెట్టుకుని గుండెల్లో దాచుకున్నా, పనిచేసిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం ఉంటుందని భరోసా ఇచ్చినట్లు ఓ ప్రకటనలో తెలియజేశారు.

**హోం మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన గణపర్తి**

రాష్ట్ర హోం శాఖామంత్రి వంగలపూడి అనితకు తెలుగుదేశం పార్టీ చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు, మండల నాయకులు పలువురు శుభాకాంక్షలు తెలియ జేశారు. బుధవారం గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాసిం సునీల్ కుమార్ సూచనల మేరకు మంత్రి చాంబర్లో కిషోర్ నాయుడుతో పాటు సీనియర్ నాయకులు గుండుబోయిన కస్తూరయ్య యాదవ్, మారంరెడ్డి జనార్ధన్ రెడ్డి,నల్లారెడ్డి రాజేష్ రెడ్డిలు మంత్రి అనితను మర్యాదపూర్వకంగా కలుసుకుని పూలమాలలు, శాలువాలతో సన్మానించి, సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా సమర్థవంతంగా, క్రియాశీలకంగా పని చేసిన వంగలపూడి అనిత హోం మంత్రిగా సుపరి పాలన, కార్యదక్షతతో శాంతి భద్రతలు, మహిళల రక్షణ, అసాంఘిక శక్తులపై ఉక్కు పాదం మోపగల సమర్థవంతురాలైన మహిళకు హోంమంత్రి పదవి కట్టబెట్టిన అధి నాయకుడు చంద్రబాబు నాయుడుకి అభినందనలు తెలిపారు.








## శ్రీకాళహస్తి ఎస్వీ ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్ క్లీనింగ్

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ఎస్వీ ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్ శ్రీకాళహస్తి వాకింగ్ దారులకు పలు ఇబ్బందులు గురవుతున్నారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే. బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తెలియజేయడం జరిగింది. ఎమ్మెల్యే సూచనల మేరకు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ముల్లు పొదలు. మట్టి గడ్డలు. పిచ్చి మొక్కలను. జెసిబితో క్లీన్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వాకింగ్ సభ్యులందరూ ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు.



## మంత్రి కొల్లు రవీంద్రకు బీసీ నేతలు స్వాగతం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** రాష్ట్ర ఎక్సైజ్, గనులు శాఖ మంత్రి కొల్లు రవీంద్రకు బిసి నేతలు ఘన స్వాగతం పలికారు. మొట్టమొదటిసారి మంత్రిగా బాధ్యతలు చేపట్టిన కొల్లు రవీంద్ర శ్రీవారి దర్శనార్థం బుధవారం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు కల్లూరు నాగరాజుగౌడ్, బీసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సభ్యులు వీర కిరణ్, తమిళ బీసీ సంఘం నేత రామ్ కుమార్ నాడార్ ఘన స్వాగతం పలికి పుష్పగుచ్చం అందించి ఘనంగా సత్కరించారు. అనంతరం మంత్రికి శుభాకాంక్షలు తెలిపి ఎక్సైజ్ శాఖలో బీసీలకు రిజర్వేషన్లు పరంగా వారికి న్యాయం చేయాలని కోరారు. బీసీల సమస్యలును తన దృష్టికి తీసుకురావాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు డిపి ఆనంద్, బీసీ సంఘాల నాయకులు ఉన్నారు.

## ఘనంగా ముగిసిన గంగ జాతర

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** మండలంలోని ఆలతూరు పంచాయతీ ఈడిగపల్లి గ్రామంలో గంగమ్మ జాతర సందర్భంగా మంగళవారం అర్ధరాత్రి అమ్మవారిని పురవీధుల్లో ఊరేగించారు. బుధవారం సాయంత్రం అమ్మవారి నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ వేషాలతో నిర్వహించారు. ఆలయ దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు చేశారు. ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం గ్రామస్తులు పాల్గొన్నారు.





**పురవీధుల్లో ఊరేగిన గంగమ్మ :** టీకేయంపేట పంచాయతీలో వెలసిన గంగమ్మ జాతర సందర్భంగా మంగళవారం అర్ధరాత్రి అమ్మవారిని పురవీధుల్లో ఊరేగించారు. బుధవారం సాయంత్రం అమ్మవారి నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ వేషాలతో నిర్వహించారు. ఆలయ దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు చేశారు. ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం గ్రామస్తులు పాల్గొన్నారు.

## బలిజ సేన నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఇందిరేష్

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మండలం ఆలతూరు పంచాయతీ చెందిన బలిజ సేన గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జిగా ఇందిరేష్ నియమితులైనట్లు కాపు, బలిజ, తెలగ , ఒంటరి, మున్నూరు, కాపు తూర్పు కాపు సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్కాడ్ కృష్ణ ప్రసాద్ తెలిపారు. దీనికి సహకరించిన జనసేన అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్, తిరుపతి బలిజ సేన అధ్యక్షులు నీలాద్రి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న బలిజ సోదరులందరి సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. పొన్న యుగంధర్, బీగాల రమేష్, పరంధాం, దయానిధి, పాలం ప్రకాష్ హర్షం తెలిపారు.



## ఎమ్మెల్సీను కలిసిన అతిథి అధ్యాపకులు

**కుప్పం, మేజర్ న్యూస్:** పట్టణంలోని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ నివాసంలో అతిథి ఆధ్యాపకులు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంతను కలిసి తమ సమస్యను వివరించారు. గత పదేళ్లుగా పనిచేస్తున్న అతిథి ఆధ్యాపకులకు గాను నెలకు పదివేల రూపాయలు మాత్రమే జీతంగా అందిస్తున్నారని వాపోయారు. రెగ్యులర్ ఫ్యాకల్టీ, ఎంటీఎస్ వారికి చెల్లిస్తున్న జీతాలకు సమానంగా చెల్లించాలని వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ విషయం పై ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ సానుకూలంగా స్పందించి మా యొక్క సమస్యలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు దృష్టికి తీసుకెళ్తారని అంతేకాకుండా విద్యాశాఖ మంత్రి అయినటువంటి నారా లోకేష్ గారి దృష్టికి తీసుకెళ్లి వెంటనే మీ యొక్క సమస్యలను పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో అతిధిద్యాపకులు అధ్యక్షులు కుమార్ ,లక్ష్మణ స్వామి, రజనీకాంత్, గాయత్రి ,సుజాత మోహన, గంగాభవాని ,ఇతరులు పాల్గొన్నారు.



# రాష్ట్రానికి విషనాగు జగన్

**- దోపిడీ బయటపడుతుందని ఈవీఎంలు ఆరోపణలు**

**- మంత్రి కొల్లు రవీంద్ర**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** రాష్ట్రానికి విషనాగు లాంటి వ్యక్తి జగన్ అని, రాష్ట్ర ప్రజలను తన కుట్రలతో దోపిడీకి గురి చేశారని రాష్ట్ర గనులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి సుగుణమ్మ పిలుపుమేరకు బుధవారం రాత్రి మంత్రి కోల్లు రవీంద్ర విచ్చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి సంబంధించిన రాష్ట్ర జిల్లా నగర అనుబంధ సంఘాల నాయకులందరూ మంత్రి కొల్లు రవీంద్ర కు పుష్పగుచ్ఛాలు అందించి, దృశ్యాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం సుగుణమ్మ కుటుంబ సభ్యులతో కలిసి ముచ్చటించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు బుల్లెట్ రమణ, దంపురి భాస్కర్ యాదవ్ సుర సుధాకరరెడ్డి, మైనార్టీ విభాగం నాయకులు మహబూబ్ బాషా, తో పాటు ఇతర నాయకులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సుగుణమ్మ శ్రీవారి చిత్రపటాన్ని బహుకరించి ఘనంగా సత్కరించారు. అంతకుముందు



మంత్రికి స్వాగతం పలుకుతున్న సుగుణమ్మ, టిడిపి నేతలు



మంత్రి కొల్లు రవీంద్రను సత్కరిస్తున్న సుగుణమ్మ కుటుంబ సభ్యులు, టిడిపి నేతలు

సుబ్రహ్మణ్యం నివాసంలో మంత్రి కొల్లు రవీంద్ర మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి పాలన పై ధ్వజమెత్తారు. రాష్ట్రాన్ని దోచుకున్న దోపిడీదారుడు జగనన్నారు. వైసిపి పాలనలో చివరకు యాచకులను కూడా జగన్ వదలలేదని ఆరోపించారు. తన శాడిజంతో ప్రజలను అన్ని విధాలుగా పిప్పి పీల్ చేశారని విమర్శించారు. ఎన్డీఏ కూటమి అరాచక దోపిడీ పాలనతో విసుగు చెంది ప్రజలు ఎన్డీఏ కూటమికి భారీ మెజారిటీతో విజయం అందించారన్నారు. వై నాట్ 175 అన్న జగన్ కు కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కకపోవడంతో మతిభ్రమించి ఏం మాట్లాడుతున్నాడో అర్థం కాలేదు అన్నారు. గతంలో జరిగిన ఎన్నికల్లో 151 సీట్లు వైసిపి గెలుచుకున్నప్పుడు ఈవీఎంలపై ఎందుకు ప్రశ్నించలేదని మండిపడ్డారు. రాష్ట్రంలో వైసిపి అందుకో దోపిడీ బయటపడుతుందని ఈవీఎంలు టాపింగ్ చేశారని, అందులో ఏదో గోల్మాల్ జరిగిందని మాట్లాడడం సరైనది కాదన్నారు. జగన్ పాలన నచ్చక ప్రజలు ఛీ కొట్టినా కూడా సిగ్గు లేకుండా ఈవీఎంలలో ఏదో జరిగిందని గింజుకున్నా ప్రజలు నమ్మరని ఎద్దేవా చేశారు. గత ఐదేళ్లలో కల్తీ మద్యంతో ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్డీయే కూటమితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు.

# జగన్ దోపిడీ బయటపడుతుందని ఈవీఎంలపై ఆరోపణలు : భాను ప్రకాష్ రెడ్డి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** గత ఐదేళ్ల వైసిపి పాలనలో జగన్ అండ్ కో దోచుకున్న దోపిడి కూటమి ప్రభుత్వం బయటపడుతుందని నెపంతోనే ఈవీఎంలపై జగన్ ఆరోపణలు చేస్తున్నారని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భాను ప్రకాష్ రెడ్డి ధ్వజమెత్తారు. 2019 ఎన్నికల్లో వైసీపీకి 151 గెలిచినప్పుడు లేని సందేహం ఇప్పుడు ఎందుకని ప్రశ్నించారు. బుధవారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసిపి అధినేత మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రజా తీర్పును గౌరవించకపోగా తమ పార్టీ ఓటమిని ఈవీఎం యంత్రాలపై నెట్టడం సరికాదన్నారు. ఎవరైనా ప్రజలు ఇచ్చిన తీర్పుకు తలోగ్గాలని సూచించారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం తగిన సహకారాన్ని అందిస్తుందన్నారు. టిటిడిని వైసీపీ దేవస్థానంగా మార్చి తిరుమలలో ఎన్నడూ లేని విధంగా అక్రమాలు, దౌర్జన్యాలు, స్కాములు చేసి తిరుమల ప్రతిష్టను దిగజార్చారన్నారు. మాజీ ఈవో ధర్మారెడ్డి, మాజీ తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర్ రెడ్డి తిరుమల ప్రతిష్టను అప్రతిష్ట పాలు చేశారన్నారు. ఇంజనీరింగ్ పనులలో మాజీ ఎమ్మెల్యే భుమన కరుణాకర్ రెడ్డి వందల కోట్లు వెనకేసుకున్నారని ఆరోపించారు. ఈ స్కాంపై విచారణ చేయాలని అనేకమంది భక్తులు ఫిర్యాదులు చేశారన్నారు. జరిగిన స్కాములపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ చేయిస్తే అన్ని



వెలుగులోకి వస్తాయన్నారు. వైసిపి హాయంలో శేషాచల అడవుల నుండి ఎర్రచందనం భారీగా అక్రమంగా తరలించి సొమ్ము చేసుకున్నారని, నేడు అటవీ శాఖ మంత్రిగా ఉన్న పవన్ కళ్యాణ్ తో చర్చించి ఎర్రచందనం అక్రమాలపై పూర్తిస్థాయి విచారణ జరిపిస్తామన్నారు. ఇప్పటికే ఎర్రచందనం గోదాములలో 5830 టన్నులు ఉన్నాయని చెప్పారు. సీజ్ చేసిన ఎర్రచందనం దొంగలే ఇన్ని టన్నులు ఉంటే, ఇక ఎన్ని టన్నులు ఎల్లలు దాటించి ఉంటారో అర్థం చేసుకోవాలన్నారు. వైసిపి హాయంలో జరిగిన అన్నింటిపై విచారణలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో వరప్రసాద్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# టిడిపి హయాంలోనే మహిళలకు సముచిత స్థానం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ హాయంలోని మహిళలకు సముచిత స్థానం లభిస్తుందని రాష్ట్ర హెూం మంత్రిగా వంగలపూడి అనిత నియామకమే ఇందుకు నిదర్శనమని టిడిపి నగర మహిళా కమిటీ ప్రధాన కార్యదర్శి అనిత తెలిపారు. బుధవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. గత ప్రభుత్వ హాయంలో మహిళలపై అనుచిత ధోరణులు, వేధింపులు, హత్యలు జరిగాయని, వీటన్నింటిపై నమోదైన కేసులను తిరిగి తెరచి వాస్తవాలను వెలుగులోనికి తెస్తూనే కారకులకు కఠిన శిక్షలు పడేలా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. దిశా చట్టాన్ని మహిళా చట్టంగా మార్పు చేయాలని హెూం మంత్రి ఆకాంక్షిస్తున్నారన్నారు. నారి శక్తి బృందాలను ఏర్పాటు చేసి మహిళల భద్రతకు పెద్దపీట వేయడానికి కూటమి ప్రభుత్వం ప్రణాళికలు చేసిందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో టిడిపి మహిళా నాయకురాళ్ళు హేమ, లతా, నీలిమ, సుజాత, రేవతి పాల్గొన్నారు.



## చిరుధాన్యాలపై రైతులకు అవగాహన

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలంలోని రైతులకు నేటి నుంచి రెండు రోజులు పాటు తిరుపతి రాస్ కృషి విజ్ఞాన కేంద్రం వారు నాబార్డ్ వారి సహకారంతో చిరుధాన్యాల ఉత్పత్తుల మేళాను నిర్వహించడం జరుగుతుందని వ్యవసాయశాఖ అధికారి హేమలత తెలిపారు. మండలంలో ఉన్న ఆసక్తిగల రైతులు తెలిపారు. రాస్ ప్రధాన కార్యాలయం, అన్నమయ్య మార్గ్, తిరుపతి నందు నిర్వహించడం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో చిరుధాన్యాల వారి వారి చిరుధాన్యాల ఉత్పత్తులలో ఉంచడం జరుగుతున్నది. రైతులు, మహిళలు, పుర ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరుకుంటున్నాము.

## పేదలకు ఉపాధి కల్పించడమే లక్ష్యం



**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు మండలంలోని పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకమని వాకాడు అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ విజయ చెప్పారు. బుధవారం వాకాడులోని ఎం ఎన్ ఆర్ ఈ జి ఎస్ కార్యాలయంలో ఆమె తెలియజేస్తూ మండల పరిధిలోని 7352 జాబు కార్డులు మంజూరు చేసి ఉన్నారు, సుమారు గా 9000 వేలు మంది సభ్యులు ఉండగా ప్రతి రోజు 2500 మంది జాబ్ కార్డు వున్నవారులు మాత్రమే పని చేస్తున్నారు, మిగిలిన జాబ్ కార్డులు ఉన్న వారు హౌసింగ్ మంజూరు అయినవారు ఉపాధి పనికి రాకూడదని ఏపీవో తెలిపారు. ఏ రోజు ఎంత పని చేసినా జాబ్ కార్డులు ఉన్నవారి అకౌంట్లోనే నగదు జమవుతుందని ఆమె తెలిపారు, ఆఫీస్ సిబ్బందికి ఎలాంటి సంబంధం లేదన్నారు, క్షేత్ర సహాయకులు టెక్నికల్ అసిస్టెంట్లు ఆయా ప్రాంతాలు వారీగా ఉపాధి పనులు చూపిస్తూ ప్రభుత్వ నిబంధన ప్రకారం పనులు చేస్తున్నారు. ఈ పథకం ద్వారా ఎంతోమంది ఉపాధి కూలీలు వారి జీవనోపాధి మెరుగుపరచుకుంటున్నారు, మండలంలోని ఎలాంటి అవినీతి అక్రమాలు జరగకుండా ఉపాధి పనిలో రాజీ పడకుండా ప్రభుత్వ నిబంధన ప్రకారం సిబ్బంది పని చేస్తున్నామన్నారు , ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న టెక్నికల్ అసెంట్స్, ఫీల్డ్ అసిస్టెంట్ లు, ఏపీవో అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు పనిచేస్తున్న జాబ్ కార్డులు పనితీరుపై ఉన్నత అధికారులకు ఆన్లైన్లో పెట్టడం జరుగుతుందని ఏపీవో విజయా తెలిపారు, పిడి ఆదేశాల మేరకే ఉపాధి కూలీల చేత పనిచేస్తున్నామన్నారు.

## ఘనంగా బిజెపి నేత కోలా ఆనంద్ జన్మదిన వేడుకలు



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, శ్రీకాళహస్తి నియోజకవర్గ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ పుట్టినరోజు వేడుకలు శ్రీకాళహస్తి నియోజక వర్గంలో అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులుతో ఘనంగా 20వ తేదీని పురస్కరించు కుని పేదలకు పలు అన్నదానాలు, పలు స్కూలలో విద్యార్థులకు నోటు బుక్స్, పెన్నులు, పెన్సిలు, పాడ్స్ మొదలైన వస్తుసామగ్రిని పంపిణీ చేశారు. తొట్టంబేడు మండలం చిలకవారి కండ్రిగ నందు మనోహర్, రవి, పిల్లలకు నోట్ బుక్స్ పెన్నులు బిస్కెట్లు చాక్లెట్లు పంపిణీ చేయడం జరిగింది. శ్రీకాళహస్తి మండలం అబ్బాబట్ల పల్లి గిరిజన కాలనీ, పోలి గ్రామంలో పోలి సత్య, కునాటి నాగరాజు,సుబ్రమణ్యం రాజు, కొరివి శివ , సుధాకర్ , వినోద్,రాజ, కౌశిక్ కుమార్, యువరాజ్ , అనిల్ రాయల్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం కార్యక్రమం, పిల్లలకు నోట్ బుక్స్ పెన్నులు బిస్కెట్లు చాక్లెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఏర్పేడు మండలంలో ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో రోగులకు పండ్లు, బ్రెడ్లు, స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఏర్పేడు బస్టాండ్ లో 500 మందికి అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆకుల విజయ కుమార్ మండల అధ్యక్షులు ఈగల బాలాజీ, మండల ఇన్చార్జ్ కుప్పా ప్రసాద్, ప్రధానకార్యదర్శి గుణకాల వెంకట సుబ్బయ్య, జి దామోదరం, మురళి,బాల గురవయ్య యాదవ్ కార్యకర్తలు పాల్గొన్నారు. రేణిగుంట మండలం గుత్తివారి పల్లి పంచాయతీ, రేణిగుంట బస్టాండ్, అక్షయ క్షేత్రం నందు అన్నదానాలు కరకంబాడి హై స్కూలు, ఆర్. ఆగ్రహం స్కూలు విద్యా సామగ్రి పంపిణీ చేయడం జరిగింది. ప్రేమ్ కుమార్ రెడ్డి, రాజా రాయల్, మునిశేఖర్ రెడ్డి, వెంకటేష్ రాయల్, ఐనూరు భాస్కర్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## నారాయణ విద్యార్థుల విజయోత్సవ ర్యాలీ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఇటీవల విడుదలైన ఐఐటి, జేఈఈ, నీట్ ఫలితాలలో అత్యుత్తమ మార్కులు సాధించి రికార్డు సృష్టించిన నారాయణ విద్యాసంస్థలు విద్యార్థులు బుధవారం సాయంత్రం విజయోత్సవ ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీని నారాయణ విద్యాసంస్థల డీజీఎం కొండలరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎం ఆర్ పల్లి లో ప్రారంభమైన ర్యాలీ గాంధీ రోడ్డు, ప్రకాశం రోడ్డు, గిరిపురం, భవాని నగర్ సర్కిల్, మీదుగా అన్నారావు సర్కిల్ వరకు సాగింది. ఇందులో నారాయణ విద్యాసంస్థలకు చెందిన సుమారు వెయ్యి మంది విద్యార్థులుతో పాటు అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండలరావు మాట్లాడుతూ



గతంలో కంటే జరిగిన ఐఐటి జేఈఈ నెట్ పలితాలలో తమ సంస్థ విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో భారీ ఉత్తీర్ణత సాధించారన్నారు. విద్యార్థులకు అధ్యాపకులకు అభినందనలు తెలియజేశారు. ఈ ర్యాలీలో నారాయణ విద్యాసంస్థలు డీన్లు, ప్రిన్సిపాల్‌లు, ఏజీఎంలు, అధ్యాపకులు, ర్యాంకులు సాధించిన విద్యార్థులు వందలాది మంది పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు

**శ్రీకాళహస్తి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ బత్తయ్య నాయుడు**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారతదేశ కాంగ్రెస్ పార్టీ యువ నేత రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా శ్రీకాళహస్తి కాంగ్రెస్ పార్టీ ఆఫీస్‌లో శ్రీకాళహస్తి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్. ఎస్.బత్తైయ్యనాయుడు ఆధ్వర్యంలో రాహుల్ గాంధీకి జన్మదిన కేకును కట్ చేసి శుభాకాంక్షలు అభినంద నలు తెలియజేశారు. కార్యకర్తలకు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి రాహుల్ గాంధీ జోడోయాత్ర కన్యాకుమారి నుంచి శ్రీనగర్ వరకు 4000 కిలోమీటర్లు పాదయాత్ర చేస్తూ ప్రజలతో మమేకమై వారి సాధక బాధకాలను తెలుసుకుంటూ పాదయాత్ర పూర్తి చేశారు. రెండో దశ న్యాయజోడు బస్సు యాత్ర అస్సాం నుంచి మహారాష్ట్ర వరకు 6000 కిలో మీటర్లు న్యాయ బస్సు యాత్రను సాగిస్తూ అక్కడక్కడ పాదయాత్ర చేస్తూ ప్రజలతో మమేకమై వారి సాధక బాధకాలను తెలుసుకుంటూ సార్వత్రిక ఎన్నికల ముందు మహారాష్ట్రలో పూర్తి చేశారు. రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ ఎన్నికలలో విస్తృతంగా పర్యటించి ఇండియా కూటమికి 234 లోకసభ స్థానాలను కాంగ్రెస్కు100 స్థానాలను రావడం జరిగింది. మోడీ నిజమైన ఐడియాలజీ కలిగిన నాయకుడు అయి ఉంటే ఎన్డీఏ కూటమికి 240 స్థానాలు వచ్చిన ప్రధానమంత్రి అయ్యారంటే ఆయనకు నైతిక విలువ లేదు. నైతిక విలువ ఉండి ఉంటే ప్రధానమంత్రి పదవి చేపట్టే వారు కాదు. రాహుల్ గాంధీ రెండు పార్లమెంటు సీట్లో గెలిచారు. వాయనాడ్ లోకసభకి ప్రియాంక గాంధీని ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని వరిద్దరిని గాంధీ జోరుతో రాబోయే 2029 సార్వత్రిక ఎన్నికలకి క్షేత్రస్థాయి నుంచి ఇంకా పునాదులు వేసుకొని ఈ సంవత్సరం ఆఖరి కి రాబోయే రాష్ట్రాల ఎన్నికలలో అఖండ విజయం సాధిస్తామని, అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు. నాయకులు క్షేత్రస్థాయి నుంచి ఈ ఐదు సంవత్సరాల్లో పార్టీని బలోపేతం చేసి పార్టీ అధికారానికి తీసుకొని రావాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్. ఎస్. బత్తైయి నాయుడు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోబీ వెంకట ముని, వీర రాఘవరెడ్డి, ఎల్లయ్య, వెంకటయ్య, నాగూర్ అయ్యా, సురేష్, మోహన్, వానమ్మ, బానమ్మ, మస్తానమ్మ పాల్గొన్నారు.

## తాతలు, తండ్రుల పాలన ప్రారంభించిన బొజ్జల

**జై భీమ్ ఆర్మీ వ్యవస్థాపకులు పులి శ్రీకాంత్**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే గెలిచిన తరువాత కొత్త తరమైన పరిపాలన బొజ్జల వెంకట సుదీర్ రెడ్డి తమ కుటుంబ పెద్దల స్పెషల్ మార్క్‌ను ప్రారంభించారు. శ్రీకాళహస్తి ప్రజలు ఇన్నాళ్లు అనుభవించిన భయ బ్రాంత కబంధ బందకాలనుండి విముక్తి దాతగా కుల, మత,వర్గ రహిత అతీతంగా ,భూకబ్జా రౌడీ ఇజం, ఒంటెద్దు పోకడ, అహంకార పరిపాలనకు చమరగీతం పాడుతూ తనపరి పాలనకు శ్రీకారం చుట్టడం చూస్తే అటు తల్లి వైపు నుండి తాత పెద్దిరెడ్డి తిమ్మా రెడ్డి, ఇటు తండ్రి వైపునుండి తాత బొజ్జల గంగసుబ్బ రామి రెడ్డి, తండ్రి గోపాల్ రెడ్డి, చిన్నాన హరినాథ రెడ్డి సుదీర్ఘ రాజకీయ అనుభవం గల కుటుంబంగా తన చిన్నతనము నుండి, ఎంతోమంది మేధావులులో మెలిగిన తన అనుభవాన్ని, తనపరిపాలనదీక్షతతో తను ఎమ్మెల్యే అయిన వెంటనే అభి వృద్ధి దిశగా , అభివృద్ధికి ఆటంకమైన భూ ఆక్రమణ దారులపై ఉక్కుపాదం మోపడం, రెండవదిగా రౌడీలకు హుకుం జారీ చేయడం,అలాగే అభివృద్ధిలో భాగంగా దేశం బాగుపడాలంటే యువత బాగుండాలి, యువత బాగుండా లంటే, చదువుండాలి, చదవాలంటే వసతి వుండాలి అన్ని సక్రమంగా ఉంటేనే భవిష్యత్తులో యవత అభివృద్ధి అవుతారని, ఇప్పుడున్న భయంకరమైన పరిస్థితులలో యువత మత్తుకు బానిసలై తమబంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్న తరుణంలో మొట్ట మొదటగా దళిత,బడుగు, బలహీన వర్గాల పిల్లలు అరకొర వసతులతో చదువుకుంటున్న వారి దగ్గరికెళ్ళి వారికి భరోసా ఇచ్చి చదువు కొనుటకు కావలసిన అన్ని వసతులు ఏర్పాటు చేస్తానని మాటిచ్చిన బొజ్జల వెంకట సుదీర్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెల్పుతున్నామంటూ దళిత బహుజనుల నాయకులు శ్రీకాంత్ పులి హర్షం వ్యక్తం చేశారు. జై భీమ్ ఆర్మీ స్టూడెంట్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఎక్కువుగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్దులు వుండే హాస్టళ్లను, సందర్శించడం చూస్తే తాతలు, తండ్రుల, పాలన అందించడంలో తన కృషి ఎంతో హర్శించదగిదని మన ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు చేయూతనిచ్చి అభివృద్ధిలో సహరించాలని కోరారు.

## ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకే తల్లికి వందనం పథకం అమలు చేయాలి

**- ఏపీటీఎఫ్ జిల్లా నాయకుల వినతి**



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా తల్లికి వందనం పథకం పేరుతో ప్రతి విద్యార్థికి ఏడాదికి 15 వేల నగదు అంద జేస్తామని ప్రకటించడం ఆనందదాయ కమని అయితే ఈ పథకాన్ని కేవలం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మాత్రమే అమలు చేసేలా ఉత్తర్వులు జారీ చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా శాఖ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు ఎం. కిరణ్ కుమార్, కె. చిట్టిబాబులు కోరారు. ఈ మేరకు బుధ వారం సాయంత్రం ఏపీటీఎఫ్ జిల్లా శాఖ తరపున సంఘ నేతలతో కలిసి వారు కం పత్రాలు విడుదల చేశారు. వారు మాట్లా డుతూ 2024 సార్వత్రిక ఎన్నికలలో మంగళ గిరి నియోజక వర్గ ఎమ్మెల్యేగా ఎన్నికైన నారా లోకేష్ ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖామంత్రి గా పదవీ బాధ్యతలు స్వీకరించినందుకు ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ 1938 సంఘం పక్షాన శుభాకాంక్షలు తెలియజేస్తు న్నామని తెలిపారు. ప్రభుత్వం తల్లికి వందనం అమలు చేస్తామని, ఒక కుటుంబం లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారో ఒక్కొక్కరికి 15,000 ఇస్తామని ప్రకటించిందని పేర్కొన్నారు. ఈ స్కీమును ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ 1938 సంఘం స్వాగతి స్తున్నదని, ఈ పథకం వలన విద్యార్థులలో చదువు పట్ల ఆసక్తి కలిగి డ్రాపవుట్స్ తగ్గ తుందని తెలిపారు. అలాగే బాలికల్లో కూడా చదువు కోవాలన్న ఆసక్తి పెరుగుతుందని అన్నారు. తల్లిదండ్రులు ఆర్థిక ఇబ్బందులు కారణంగా బిడ్డలను పాఠశాలకు పంప కుండా ఉండేవారని, ఈ పథకం వలన తల్లి దండ్రులలో కూడా బిడ్డలను చదివించాలనే తపన ఏర్పడుతుందని వారు వివరించారు. తల్లికి వందనం పథకాన్ని ప్రభుత్వ పాఠ శాలలో ఒక కుటుంబంలో ఎంత మంది పిల్లలు చదువుతున్నారో వారికి మాత్రమే అమలు చేయాలని , ఎందుకంటే ప్రభుత్వ పాఠశాలలో చదివేది నిరుపేద కుటుంబ విద్యార్థులే. డబ్బు ఉన్నవారు మాత్రం ప్రవేట్ విద్యాసంస్థలలో చదివిస్తున్నారు. ప్రవేట్ విద్యాసంస్థల యాజమాన్యం ఈ పథకాన్ని వ్యాపార కేంద్రంగా మార్చుకుని ఇప్పటికే విద్యార్థులను చేర్చు కుంటున్నారని వారు పేర్కొన్నారు. మీరేమి ఫీజులు కట్టనవసరం లేదు- మా పాఠశాలలోనే చేర్చండి అని ప్రచారం మొదలు పెట్టారని, దీని ఫలితంగా ప్రభుత్వ పాఠశాలలో చేరే విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గి పోతున్నదని వివరించారు. అందువలన ప్రభుత్వ పాఠశాలలో ఒక కుటుంబంలో ఎంత మంది పిల్లలు చదువుతున్నారో వారికి మాత్రమే తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ 1938 సంఘం పక్షాన విజ్ఞప్తి చేస్తున్నామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నేతలు, పలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.